

● మండలికి వెళ్లొద్దన్న ఆదేశాలను పాటించని ఏసురత్నం ● సోషల్ సైకోల వ్యవహారంలో చంద్రగిరిపై అధిష్ఠానం గుర్రు ● తప్పు ఎవరు చేసినా తప్పే అన్న మాజీ పోలీసు అధికారి ● జగన్ వైఖరితో విసుగు.. జనసేన వైపు చూపు



ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం

జొన్నలు, రాగులు కట్!





● రేషన్‌లో ఒక్క నెలకే ఆగిన పంపిణీ
● కిందటి నెలలో మిగిలినవే ఈ నెల పంపకం
● ఒక్కో షాపునకు 2 క్వింటాళ్లతో సరి
● గత ప్రభుత్వ నిర్వాకంతో నేటికీ తప్పని కష్టాలు



గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నవంబరు నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రతి నెలా నాలుగు రకాల సరుకులు అందజేస్తామని ప్రకటించిన పౌర సరఫరాల శాఖ రెండో నెలలోనే తడబాటుకు గురయింది. బియ్యం, పంచదార, కందిపప్పు మూడింటి తోపాటు నాలుగో సరుకుగా చిరు ధాన్యాలైన రాగులుగానీ, జొన్నలుగానీ, సజ్జలుగానీ ఇస్తామని ప్రకటించింది. రాయలసీమ రైతులు పండించిన చిరుధాన్యాన్ని కొనుగోలు చేసి, ప్రజా పంపిణీ ద్వారా పేదలకు చౌకగా అందిస్తే అటు రైతులకు, ఇటు పేద ప్రజలకు బలవర్థక ఆహారం దొరుకుతుందని భావించిన ప్రభుత్వం వరుసగా రెండు నెలలు రాగులు, జొన్నలు పంపిణీ చేసింది. చెప్పిన విధంగా కార్డుదారులకు అక్టోబరులో రాగులు, నవంబరు నెలలో జొన్నలు అందజేసిన ఆ శాఖ డిసెంబరు నెల వచ్చేసరికి చేతులెత్తేసింది.

నాటి పాపాలే.. నేటి శాపాలు

గత వైసీపీ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పేదలకు చౌక ధరలో సరుకులు అందజేసే రేషన్ షాపులను కేవలం బియ్యం అందజేసే షాపులుగా పరిమితం చేసింది. రేషన్ కార్డులను కూడా బియ్యం కార్డులుగా కుదించి సరుకులు ఆపేసింది. దానికి తోడు పౌర సరఫరాల కార్పొరేషన్‌పై భారీ మొత్తంలో రుణాలు తెచ్చి కార్పొరేషన్‌ను నిండా ముంచేసింది. వీటిని సరిదిద్దుకోవడం, కొత్త సరుకులు కొనుగోలు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సవాలుగా మారింది. దీంతో సరుకుల పంపిణీ సమస్యాత్మకంగా మారింది. అనారోగ్య బాధితులకు అత్యవసరంగా మారిన ఈ ధాన్యాలను అందిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బాధితులు కోరుకుంటున్నారు. అయితే తిరిగి జొన్నలు, రాగులు, సజ్జల పంపిణీ ఉంటుందా లేదా అన్నది మాత్రం అధికారులు కచ్చితంగా చెప్పలేకపోతున్నారు.

ఆరంభంలోనే అంతరాయం

2014- 19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పేదలకు అనేక సరుకులు అందించింది. బియ్యం, పంచదార, కందిపప్పుతోపాటు పామాయిల్, ఉప్పు, చింతపండు వంటి అనేక సరుకులు అందించింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పౌర సరఫరాల శాఖ కోలుకోలేనంతగా దెబ్బతింది. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. పేదలకు దూరమైన రేషన్ సరుకులను ఒక్కొక్కటిగా పేదలకు అందించేలా చర్యలు చేపట్టింది. ఒక్కో నెల ఒక్కో సరుకును పెంచుకుంటూ పేదలకు నిత్యావసర సరుకులు అందిస్తూ వస్తోంది. ఆ క్రమంలోనే ఈ జూలై నుంచి బియ్యం, పంచదారతోపాటు కందిపప్పును అందుబాటులోకి తెచ్చింది. అక్టోబరులో వాటితోపాటు రాగులు అందించింది. తాజాగా నవంబరు నెలలో రాగులకు బదులుగా జొన్నలు అందజేసింది. డిసెంబరు వచ్చే సరికి పరిస్థితి తారుమారయిపోయింది. ఈ నెల అదనంగా ఇస్తానన్న రాగులు, జొన్నలు, సజ్జలు అందుబాటులోకి రాలేదు. గత నెలలో కార్డుదారులు తీసుకోకపోవడంతో మిగిలిన జొన్నలను అధికారులు పంపిణీకి సిద్ధం చేశారు. ఇలా ఒక్కో రేషన్ షాపుకు ఒకటి, రెండు క్వింటాళ్లకు మించి జొన్నలు అందలేదు. దీంతో తొలి రోజు అందుకున్న కార్డుదారులకు మాత్రమే అవి దక్కాయి. ఫలితంగా ప్రజా పంపిణీ వ్యవస్థ విమర్శలకు గురయింది.

ఎప్పుడు వస్తాయో చెప్పలేం

జీ లక్ష్మి, డీఎం పౌర సరఫరాల శాఖ

రాయలసీమ రైతులకు ఊతం ఇచ్చేలా వారు పండించే జొన్నలు, రాగులు, సజ్జలను పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు అందించాలని భావించాం. అక్టోబరులో రాగులు, నవంబరులో జొన్నలు అందజేశాం. మళ్లీ అవి అందుబాటులోకి ఎప్పుడు వస్తాయో తెలియదు. అందుబాటులోకి వస్తే తిరిగి వాటిని పంపిణీ చేస్తాం.

మరో ఎమ్మెల్సీ వైసీపీకి గుడ్‌బై?

జగన్ వైఖరి ఆ పార్టీ నేతలకే నచ్చటం లేదా ? వైసీపీ ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం ఆ పార్టీకి దూరం అవుతున్నారా..? ఆయన రేపో మాపో పార్టీ మారనున్నారా..? ఈ ప్రశ్నలకు సమాధానం అవుననే అనిపిస్తుంది. గత కొద్దిరోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు ఎమ్మెల్సీ ఏసురత్నంకి ఆ పార్టీ నాయకత్వానికి మధ్య దూరం పెరిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన త్వరలో పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరో వైపు జనసేన నాయకులు కూడా ఆయనతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. ఆయన త్వరలో జనసేన తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తోంది.

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజుల క్రితం ముగిసిన శాసన మండలి సమావేశాలు ఎమ్మెల్సీ ఏసురత్నంకి వైసీపీ అధిష్ఠానానికి మధ్య చిచ్చు రేపినట్లు సమాచారం. జగన్ అసెంబ్లీకి వెళ్లటం లేదు కాబట్టి ఎమ్మెల్సీలు కూడా శాసనమండలికి వెళ్లాల్సిన పనిలేదని వైసీపీ అధిష్ఠానం ఆ పార్టీ సభ్యులకు హుకుం జారీచేసినట్లు సమాచారం. ఒకవేళ సమావేశాలకు వెళ్లినా అధికార కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చిపోవాలని సూచించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఏసురత్నం ఈ రెండు మాటలను పెడచెవిన పెట్టినట్లు చెబుతున్నారు. సమావేశం జరుగుతుంటే ఇంట్లో ఎలా కూర్చోవాలి అంటూ మండలికి వెళ్లారు. దానిపై ముఖ్య నేతలు తీవ్రంగా హెచ్చరించినట్లు ప్రచారం జరుగుతోంది.

పోడియం దగ్గరకు ఎందుకు వెళ్లలేదు...

ఈ సమావేశాల్లో సోషల్ మీడియా సైకోల అరెస్టులపై శాసనమండలిలో కొద్దిపాటి గొడవ జరిగింది. అన్యాయంగా తమ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ ఎమ్మెల్సీలు పోడియంను చుట్టుముట్టారు. ఆ సమయంలో ఏసురత్నం మండలిలోనే ఉన్నా పోడియం దగ్గరకు వెళ్లలేదు. దానిపై వైసీపీ అధిష్ఠానం ఆయనపై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఒకరిద్దరు ముఖ్య నేతలు ఈ విషయం ఏసురత్నం వద్ద ప్రస్తావించగా ఆంధ్రప్రదేశ్ పోలీసులు అన్యాయంగా ఎవరినీ అరెస్టు చేసే అవకాశం లేదని చెప్పినట్లు సమాచారం. ఒక మాజీ

(మిగతా 8వ పేజీ)

రీ షెడ్యూల్ విడుదల చేసిన ప్రభుత్వం

ఇప్పటికే రెండు సార్లు వాయిదా

14న నీటి సంఘాలకు.. 17న డీసీలకు ఎన్నికలు

సాగునీటి సంఘాల ఎన్నికలకు... రేపు నోటిఫికేషన్

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి) సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం రీ షెడ్యూల్‌ను విడుదల చేసింది. 11న ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. ఇప్పటికే రెండు సార్లు ఎన్నికలు వాయిదా పడిన విషయం తెలిసిందే. 14న నీటి సంఘాలకు.. 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేస్తారు. ఎన్నికల నిర్వహణకు జలవనరుల, రెవెన్యూ శాఖలు ఏర్పాటు చేస్తున్నాయి. ఎన్నికలను అధికార పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. సేవా భావం కలిగిన వారిని నీటి సంఘాలకు ఎన్నుకోవాలని ఇప్పటికే కూటమి నేతలు రైతులకు పిలుపునిచ్చారు. వైసీపీ అంతగా ఈ ఎన్నికలపై దృష్టి సారించలేదు. పూర్తిగా బలం ఉన్న చోట మాత్రమే ఎన్నికల్లో పోటీ చేయాలని వైసీపీ భావిస్తోంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఒకసారి, వర్షాల కారణంగా మరోసారి నీటి సంఘాల ఎన్నికలను ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. రీషెడ్యూలు ప్రకటించిన నేపథ్యంలో ఈ నెల 14న సాగునీటి సంఘాలకు.. 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పటిష్ఠమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. టీసీల వారీగా ఓటర్ల జాబితాలను రెవెన్యూ శాఖ సిద్ధం చేసింది. ఒక్కొక్క టీసీ పరిధిలో 2,500 నుంచి 3,000 మంది రైతులు ఓటర్లుగా నమోదయ్యారు. నీటి సంఘాల టీసీలకు 14న ఎన్నికలు నిర్వహించన్నారు. అదే రోజు సంఘాల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. నీటి సంఘాలకు కాలువ ఎగువ భూముల పరిధిలోని టీసీని అధ్యక్షుడిగా ఎన్నుకుంటే దిగువ భూముల టీసీని ఉపాధ్యక్షుడిగా ఎన్నుకుంటారు. నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు డిస్ట్రిబ్యూటరీ కమిటీని ఎన్నుకుంటారు.



గుంటూరు బ్రాంచ్ కెనాల్

కుడి కాలువ పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఇవే..

కుడి కాలువ పరిధిలో 32 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. మాచర్ల, గురజాల, కారంపూడి, కేసానుపల్లి, పిడుగురాళ్ల, తంగెడ, బెల్లంకొండ, క్రోసూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. చామర్రు, నకరికల్లు, ముప్పాళ్ల, సత్తెనపల్లి

(మిగతా 8వ పేజీ)

6

ప్రభావతి ముందస్తు బెయిల్ పిటీషన్ రేపటికి వాయిదా

జడ్పీ పదోన్నతుల్లో జంపింగ్!

● ఒకేసారి సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్‌గా ప్రమోషన్
● అర్హతలు.. అభ్యంతరాలను పట్టించుకోకుండానే జాబితాలు
● ఇదీ వైసీపీ హయాంలో అధికారుల అక్రమాలు

28న చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు

● 18న నామినేషన్‌ల స్వీకరణ

సాగర్ ప్రాజెక్ట్‌కు 69 వసంతాలు పూర్తి

● డిసెంబరు 10న అప్పటి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన

8

పెదలంకలో మన కడియం

● 30 ఎకరాల విస్తీర్ణంలో.. 500 రకాల మొక్కలు



రెవెన్యూ సదస్సుకు ఆర్‌పీ సిసోడియా హాజరు

● దస్త్రాలు పక్కాగా ఉంచుకోండి.. ● పర్చూరు అధికారులతో కలెక్టర్



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ సదస్సులు జయప్రదం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటమురళి సూచించారు. పర్చూరు మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. పర్చూరు మండలం చిననందిపాడు గ్రామంలో సోమవారం జరిగే రెవెన్యూ సదస్సుకు రెవెన్యూ శాఖ ప్రత్యే కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా హాజరవుతారన్నారు. ఈనేపథ్యంలో రెవెన్యూ దస్త్రాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. దేవాదాయ శాఖ భూముల వివరాలు, ఆడంగల్‌లు, ఆర్ఎస్ఆర్‌లు పక్కాగా ఉండాలన్నారు. ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆగ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. సీసీరోడ్ల నిర్మాణం అవసరాన్ని గుర్తించి వాటిపై నివేదిక ఇవ్వాలన్నారు. మురికినీటి వ్యవస్థ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూఅధికారి జీ గంగాధర్‌గౌడ్, ఆర్డీవో పీ గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు కోసం.. కొత్తగా 63,607 దరఖాస్తులు

● రాత్రి 8.15 గంటల వరకు వచ్చిన వివరాల విడుదల
● అర్ధరాత్రి 12 గంటలకు మరికొన్ని పెరిగే అవకాశం

గుంటూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కృష్ణా- గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఓటరు నమోదు ప్రక్రియకి సంబంధించి ముసా యిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం మరో 63,607 దరఖాస్తులు అందాయి. సోమవారం రాత్రి 8.15 గంటల వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను ఎలక్టోరల్ అధికారి ఎస్ఎస్‌కే ఖాజావలి విడుదల చేశారు. కాగా అర్ధరాత్రి 12 గంటల వరకు దరఖాస్తుల దాఖలుకు గడువు ఉన్నందున ఈ సంఖ్య మరికొంత పెరిగే అవకాశం ఉందన్నారు. పూర్తి గణాంకాలను ఎన్నికల సంఘం మంగళవారం సాయంత్రం విడుదల చేస్తుందని చెప్పారు. బాపట్ల జిల్లాలో 4619, ఏలూరులో 1743, గుంటూరులో 23656, కృష్ణాలో 8047, ఎన్‌టీఆర్‌లో 15575, పల్నాడులో 9987 దరఖాస్తులు డ్రాఫ్ట్ పబ్లికేషన్ అనంతరం వచ్చాయన్నారు. డ్రాఫ్ట్ పబ్లిష్ చేసే నాటికి 2 లక్షల 90 వేల 978 మందికి ఓటు హక్కు కల్పించారు.

● ఫ్రీహోల్డ్ భూముల అవకతవకలపై ఇప్పటికే నివేదికలు
● రీసర్వే ఫిర్యాదుల పరిష్కారం దిశగా.. పెద్ద ఎత్తున రెవెన్యూ సదస్సులు
● మెప్మా బోగస్ రుణాల విషయంలోనూ కదలిక
● గత ప్రభుత్వ ఇసుక దోపిడీ నివేదిక ప్రభుత్వ పెద్దల చేతుల్లో
● ఇప్పుడు పింఛన్ల వంతు.. త్వరలోనే నోటీసులు.. ఆ పై చర్యలు

అక్రమాల డొంకలు కదులుతున్నాయ్..!

(బాపట్ల, ఆంధ్రజ్యోతి) కూటమి ప్రభుత్వం కొలువుదీరి నెలలు గడుస్తున్నాయ్...కానీ గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా వ్యవహరించిన అక్రమార్కుల భరతం పట్టడం లేదన్న అసంతృప్తి ఇటు పార్టీ క్యాడర్‌లోనూ, ఇటు సామాన్య జనంలోనూ వ్యక్తమవుతూ వస్తోంది. మూడు నెలల క్రితం నుంచే ప్రతి విభాగంలోనూ గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై అంతర్గతంగా విచారణ మొదలయింది. రెవెన్యూ లాంటి విభాగాల్లో బాహాటంగా ప్రక్రియ కనబడితే మైనింగ్, మెప్మా, డీఆర్‌డీఏ, డ్వామా, సహకార సొసైటీలవంటి పలు శాఖలలో అంతర్గతంగా కసరత్తు చేసి అక్రమాల చిట్టాను తయారు చేశారు. వీటన్నింటి విషయంలో తుది నిర్ణయానికి రావడానికి ముమ్మరంగా కసరత్తు జరుగుతోంది. మరోవైపు రేషన్ మాఫియా విషయంలో గతంలో పీడీ యాక్టు వరకు వెళ్లిన మాఫియా డాన్‌లు ఎవరూ అనే కోణంలో కూడా ఇప్పటికే ప్రత్యేక విభాగం జిల్లా యంత్రాంగాన్ని వివరాలు అడిగినట్లు తెలుస్తోంది. అధికారం అండతో కులాసాగా దోపిడీకి పాల్పడిన వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతుంటే వారి ఆగడాలకు సహకరించిన యంత్రాంగం ఏం జరుగుతుంది అనే కోణంలో విచారణ చేస్తూ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఆయా శాఖల మూలాల్లోకి తీగలు లాగే ప్రక్రియ ప్రభుత్వం కొలువుదీరిన తొలినాళ్లనుంచే ప్రారంభం కాగా ఇప్పటికీ డొంకలు కదలడం మొదలయింది. అక్రమాలకు పాల్పడిన వారిపై, సహకరించిన వారందరిపైన చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం పావులు కదుపుతోంది

తొలుత ఫ్రీహోల్డ్ భూముల అవకతవకలపై...

నిరుపేదలకు భూమిపై యాజమాన్యహక్కు కల్పించే పేరిట గత పాలకులు భూ అక్రమాలకు పాల్పడ్డారనే నిర్ధారణకు కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తొలినాళ్లలోనే వచ్చింది. దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు రావడం, మండలాల వారీగా గత ఐదేళ్లలో ఫ్రీహోల్డ్ చేసిన భూముల వివరాలను జల్లెడ పట్టడంతో పాటు వాటిలో ఎన్ని రిజిస్ట్రేషన్ జరిగాయి అనే అంశంపై కూడా దృష్టిసారించారు. దాదాపు 250 ఎకరాల వరకు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలినట్లు సమాచారం. వీటిలో 72 ఎకరాల వరకు రిజిష్టర్ కూడా జరిగినట్లు అధికారులు తేల్చారు. ఇక రీసర్వే ప్రహసనంపై 72 గ్రామాల్లో సభలు నిర్వహిస్తే రికార్డు స్థాయిలో 4,280 అర్జీలు రావడంతో కంగుతినడం అధికారుల వంతైంది. ఈమొత్తం వినతుల్లో అక్రమాల పరంగా మేజర్‌గా జరిగినవి 258 వరకు గుర్తించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఇక ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ సదస్సుకు కూడా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తుండడంతో వాటిని కూడా జల్లెడ పట్టి అన్నింటిని క్రోడీకరించి చర్యల కొరడా విధించడానికి ప్రభుత్వం సమాయత్తమవుతోంది

మైనింగ్ విషయంలో శ్రీముఖాలు....

వైసీపీ ప్రభుత్వంలో సహజవనరుల దోపిడీ ఏ విధంగా జరిగిందో అందరికి తెలిసిందే. దీనిలో ప్రధాన వాటా ఇసుకదే. గత ప్రభుత్వంలో నిబద్ధతతో పనిచేసిన కొంతమంది అధికారులు ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతూ పట్టుబడిన వారిపై జరిమానాల కొరడా విధించారు. అధికారం అండగా ఉండడంతో అప్పట్లో వాటిని పట్టించుకోకపోగా నోటీసులను సైతం లెక్కలేని తనంతో బుట్టదాఖలు చేసేశారు. వీరిలో ఎక్కువమంది వైసీపీ కీలక నేతల అనుచరగణమే. ప్రస్తుత ప్రభుత్వంలో ఆ అక్రమాల నిగ్గు తేల్చడంతో పాటు జరిమానాలను పెనాల్టీతో ముక్కుపిండి వసూలు చేయడానికి కార్యస్థలం ఇప్పటికే సిద్ధం చేశారు. 29 కేసులకు సంబంధించి రూ.9 కోట్ల వరకు జరిమానా కట్టాల్సి ఉండగా పెనాల్టీతో కలిపి మొత్తం రూ.49 కోట్లు వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేసే విధంగా చట్టపరంగా అడుగులేస్తున్నారు. జరిమానాతో సరిపెట్ట కుండా క్రిమినల్ కేసుల నమోదు విషయంలో సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలిస్తున్నారు

బోగస్ రుణాలది మరో తంతు,.....

బినామీ గ్రూపులను ఏర్పాటు చేసి బ్యాంకుల నుంచి రుణాలను తీసుకోవడం గత ప్రభుత్వంలో పెద్ద ఎత్తున జరిగింది. ఒక్క బాపట్ల పరిధిలోనే ఈ తరహా అక్రమాలు దాదాపు రూ.2 కోట్ల వరకు జరిగినట్లు ఇప్పటికే అంతర్గత విచారణలో తేటతెల్లం కాగా, రేపల్లె పరిధిలో వెలుగు చూసిన అక్రమాలపై వైసీపీ ప్రభుత్వంలోనే అధికారులు విచారణ జరపగా వాటి వెనక కీలక నేతల పాత్ర ఉండడంతో ఆ నివేదికను అటకెక్కించారు. దాని బూజు దులిపి నివేదిక తయారు చేసే పనిని యంత్రాంగం రెండు నెలల క్రితమే చేసింది. బోగస్ రుణాల విషయంలో నోటీసులు జారీ చేయడం వివరణ అడగడం, చర్యలకు సిఫారసు చేస్తూ నివేదిక తయారు చేయడం కూడా ఇప్పటికే పూర్తయింది. ఇక చర్యలే తరువాయి అనే విధంగా మెప్మాలో పరిస్థితి ఉంది

రేషన్ మాఫియా విషయంలోనూ....

రేషన్ దందాకు ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకట్ట వేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వ పెద్దలు ఉన్న సంగతి తెలిసిందే. దానిలో భాగంగా గత ప్రభుత్వంలో ఈ దందాను వ్యవస్థీకృతం చేయడంలో కీలకంగా వ్యవహరించిందెవరు అనే కోణంలో విచారణను ప్రారంభించారు. గతంలో ముగ్గురిపై పీడీయాక్టు ప్రతిపాదనలు చేయడం, రాజకీయ ఒత్తిళ్లతో వాటిని పక్కన పడేయడం జరిగిన సంగతి తెలిసిందే. అప్పుడు పీడీయాక్టు ప్రతిపాదనలు సిద్ధమైన ఆ ముగ్గురి యాక్టివిటీస్‌పై సదరు విభాగాలు దృష్టి పెట్టడంతో పాటు వారి వెనక అప్పట్లో కీలకంగా వ్యవహరించిన పెద్ద తలకాయలు ఎవరనే కోణంలో కూడా విచారణ చేస్తున్నారు.

ప్రస్తుతం పింఛన్ల వంతు...

గత ప్రభుత్వంలో అర్హులను వేధించడం, పార్టీ భజనపరులకు పెద్ద పీట వేస్తూ అర్హత లేకపోయినా సర్కారు సొమ్మును పెద్ద ఎత్తున దోచి పెట్టిన సంగతి తెలిసిందే. దీనిలో ముఖ్యంగా సామాజిక పింఛన్ల విషయంలో మరీ అడ్డూ అదుపూ లేకుండా వ్యవహరించారు. గతంలో ప్రాథమికంగా పింఛన్ల విషయంలో లబ్ధి పొందుతున్న అనర్హులెవరనే కోణంలో క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టగా జిల్లా వ్యాప్తంగా దాదాపు 2,600 వరకు తేలాయి. కానీ ప్రస్తుతం ఇదే అంశంపై రెండు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుండడంతో ఈ సంఖ్య భారీగానే పెరగొచ్చని తెలుస్తోంది. ఇక సహకార సంఘాల్లో రుణాల దుర్వినియోగం విషయంలో దాదాపు పది సొసైటీలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియలో అధికారులు గుర్తించారు. వీటి విషయంలో కూడా చర్యల కోసం నివేదికలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇక జగనన్న కాలనీల లబ్ధిదారుల జాబితాను గత ప్రభుత్వం పారదర్శకతకు పాతరేసి అత్యంత గోప్యంగా ఉంచింది. ప్రస్తుతం ఆ లెక్కలు తేల్చే పనిలో నిమగ్నమయి ఉన్న అధికారులకు భూసేకరణలో జరిగిన అవకతవకలు కళ్లు బైర్లు కమ్మేలా చేస్తున్నాయి. ఇదే సమయంలో అనర్హులు సైతం పెద్ద సంఖ్యలో లబ్ధి పొందినట్లు నిర్ధారణకు వచ్చారు.



యద్దనపూడి మండల పరిధిలో పింఛన్ అర్హతలపై విచారణ చేస్తున్న యంత్రాంగం

కుట్లు వేయడంలో శిక్షణ తరగతులు



వాహనం లోపల రమణ యశస్వి, ఎన్‌వీ సుందరాచారి


గుంటూరు మెడికల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): శస్త్రచికిత్సల్లో రోగులకు పలు రకాల కుట్లు వేయడంలో మెలకువలు నేర్పేందుకు నాలుగు రోజులపాటు మొబైల్ వాహనంలో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని ప్రభుత్వ సమగ్రాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి తెలిపారు. సోమవారం వైద్య కళాశాలలో జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ ఆధ్వర్యంలో సూచరింగ్ టెక్నిక్స్‌పై మెడికల్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఎథికాన్ పేరిట వచ్చిన ప్రత్యేక వాహనాన్ని జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారితో కలిసి ఆయన ప్రారంభించారు. ఎయిర్‌కండీషన్డ్ వాహనం లోపల ఏర్పాటు చేసిన పది శిక్షణ టేబుళ్లను, సూచరింగ్ మెటీరియల్స్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ సాధారణ శస్త్రచికిత్సల్లో రోగి శరీరం బయట వేసే కుట్లతోపాటు ల్యాప్రోస్కోపీ సర్జరీల్లో శరీరంలో అంతర్గతంగా వేసే సూచరింగ్‌పై కూడా ఈ వాహనంలో వైద్య విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. నాలుగు రోజులపాటు ఈ మొబైల్ ఆపరేషన్ థియేటర్ (వాహనం) వైద్య కళాశాలలోనే ఉండి గ్రూపుల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తారని వివరించారు.

వర్సిటీలో యోగా కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

పెదకాకాని, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి యోగా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.జాన్సన్ సోమవారం తెలిపారు. ఎంఎస్సీ యోగా రెండో సంవత్సరం లేటరల్ ఎంట్రీ (పీజీ డిప్లొమా ఇన్ యోగా చేసిన వారు) కోర్సుకు, ఎంఎస్సీ యోగా మొదటి సంవత్సరం కోర్సుకు, పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఎంఎస్సీ యోగా రెండో సంవత్సరం లేటరల్ ఎంట్రీ కోర్సుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులో ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులుగా నిర్ణయించామని తెలిపారు. ఎంఎస్సీ యోగా మొదటి సంవత్సరం, పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సుకు ఏదైనా డిగ్రీ కోర్సు ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. ఈనెల 16లోగా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. వివరాలకు 9440315340, 7396458123 సంప్రదించాలని కోరారు.

జడ్పీ పదోన్నతుల్లో జంపింగ్!

- ఒకేసారి సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్‌గా ప్రమోషన్
- అర్హతలు.. అభ్యంతరాలను పట్టించుకోకుండానే జాబితాలు
- ఇదీ వైసీపీ హయాంలో అధికారుల అక్రమాలు



జిల్లా పరిషత్ కార్యాలయం

గుంటూరు సిటీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వడ్డించేవాడు మన వాడైతే బంతిలో ఏమూల కూర్చున్న ఢోకా ఉండదు అంటారు. గుంటూరు జిల్లా పరిషత్‌లో అదే జరిగింది. పదోన్నతుల ప్రక్రియలో అర్హులను పక్కన పెట్టేసి తర్వాత వారిని అందలం ఎక్కించటం వివాదాస్పదం అయింది. కనీస నిబంధనలు పాటించకుండా జూనియర్ ఉద్యోగులకు ఏకకాలంలో రెండు పదోన్నతులు ఇవ్వటం చర్చనీయాంశంగా మారింది. గత వైసీపీ ప్రభుత్వంలోని నేతలను మచ్చిక చేసుకునేందుకు కొందరు అధికారులు చిన్న ఉద్యోగుల అవకాశాలను పణంగా పెట్టారు. ఇప్పుడు ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రికి ఫిర్యాదులు వెళ్లాయి. తీగ లాగడం మొదలైంది. డొంక కదలటమే మిగిలింది.

ఒకేసారి రెండు పదోన్నతులు

2021లో ఒక ఉద్యోగికి సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్‌గా పదోన్నతి ఇచ్చారు. దానికి కమిషనర్ ఉత్తర్వులు ఉన్నాయని చెబుతున్నారు. వాస్తవానికి ఒకే ఉద్యోగికి ఒకేసారి సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ ప్రమోషన్ ఇవ్వడం నిబంధనలకు విరుద్ధం. సీనియర్ అసిస్టెంట్‌గా కనీసం రెండేళ్ల పాటు పనిచేసిన తర్వాత ప్రొబేషన్ ప్రకటించాలి. ఆ తర్వాత పర్మినెంట్ సీనియార్టీ జాబితా తయారు చేయాలి. ఆ జాబితాలో ప్రొబేషన్ ప్రకటించిన ఉద్యోగి పేరును ముందుకు తీసుకువెళ్లాలంటే అతనికి ముందు ఉన్న వారందరికీ ఆ విషయం తెలియజేసి అభ్యంతరాలు స్వీకరించాలి. అప్పుడు తుది జాబితా విడుదల చేసి పదోన్నతి కల్పించాలి.

ముందు ఉన్నవారిని పక్కన పెట్టేసి..

వివాదాస్పదమైన 2021 పదోన్నతుల వ్యవహారంలో చాలా విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఒకరికి పదోన్నతి ఇవ్వటానికి మరొకరికి అన్యాయం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. జాబితాలో ప్రమోషన్ పొందేందుకు అర్హుడైన ఉద్యోగి ఉండగా, అతన్ని పక్కన పెట్టి అప్పటి ప్రభుత్వంలో పలుకుబడి కలిగిన వారికి అధికారులు మేలు చేశారు. ఫలితంగా 15 ఏళ్లగా సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వారు అదే స్థానంలో ఉండగా, 10 ఏళ్ల క్రితం జాయిన్ అయిన వాళ్లు సూపరింటెండెంట్‌లు, ఏవోలు అయ్యారని పలువురు ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు.

సీఎంకు ఫిర్యాదు

జిల్లా పరిషత్‌లో జరిగిన బదిలీల వ్యవహారంలోని అక్రమాలపై గత మూడేళ్లగా వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. అయితే మొన్నటి వరకు జడ్పీలో కీలకంగా వ్యవహరించిన అధికారులు, ఉద్యోగులు వక్రమార్గంలో పదోన్నతులు పొందిన వారికి అన్నిరకాలుగా అండదండలు అందించారు. ఈ అక్రమాలపై సీఎం, పంచాయతీ రాజ్ మంత్రి, కమిషనర్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. ప్రమోషన్ పొందే అర్హతలు ఉన్నా దానికి సంబంధించిన పద్ధతి (ప్రొసీజర్) పాటించాలని గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును ఫిర్యాదుకు జత పర్చారు.

కమ్యూనిటీ సైన్సు, అగ్రికల్చర్ కోర్సులకు అడ్మిషన్లు

గుంటూరు సిటీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ కమ్యూనిటీ సైన్సు, బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు తెలిపారు. ఎన్ఆర్ఐ కోటా కింద ఈ సీట్లను భర్తీ చేయనున్నామని, అడ్మిషన్ల ప్రక్రియ మంగళవారం నుంచి మొదలై 13వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు లాం ఫామ్‌లోని కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్ ఆఫీస్‌లో హాజరు కావాలని తెలిపారు.

28న చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు

- 18న నామినేషన్‌ల స్వీకరణ

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ ఎన్నికలు ఈ నెల 28న నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18న నామినేషన్‌లు స్వీకరిస్తారు. నామినేషన్‌లు దాఖలు చేసిన వారి జాబితాను 19న ప్రకటించనున్నారు. 21న నామినేషన్‌ల పరిశీలన కాగా 23న సాయంత్రం 5 గంటల లోపు నామినేషన్‌లు ఉపసంహరించుకోవచ్చని తెలిపారు. 26న నామినేషన్‌ల తుది జాబితా నోటీసు బోర్డుపై ప్రకటించనున్నారు. 28న జిన్నాటవర్ సెంటర్‌లోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని ఇప్పటికే సభ్యులకు సందేశాలు పంపించారు. కాగా ప్రతి ఏటా జరిగే చాంబర్ ఎన్నికల్లో ఈ దఫా కూడా ప్రస్తుత అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులుకు పోటీగా గతంలో చాంబర్ కార్యదర్శిగా వ్యవహరించిన రంగా బాలకృష్ణ అధ్యక్ష బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో కూడా ఆంజనేయులుకు పోటీగా బరిలో దిగి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ఈ క్రమంలో 28న జరిగే చాంబర్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి.

ప్రభావతి ముందస్తు బెయిల్ పిటీషన్ రేపటికి వాయిదా

గుంటూరు(లీగల్), డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎంపీ, ప్రస్తుత శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐదో నిందితురాలిగా ఉన్న అప్పటి గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలు చేసుకున్న పిటీషన్ డిసెంబరు 11కు వాయిదా పడింది. ఈ కేసులో తాను నిర్దోషినని పేర్కొంటూ తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ డాక్టర్ ప్రభావతి గుంటూరు జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాది మల్లవరపు శేఖర్ బాబు ద్వారా పిటీషన్ దాఖలు చేసిన విషయం విదితమే. ఈ పిటీషన్‌లో తనను కూడా పార్టీగా చేర్చాలని, తన వాదనలు కూడా వినాలని కోరుతూ రఘురామకృష్ణంరాజు కూడా తన న్యాయవాదులు వీవీ లక్ష్మీనారాయణ, కావూరి గోపీనాథ్‌ల ద్వారా ఇంప్లీడ్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌లు సోమవారం రెండో అదనపు జిల్లా జడ్జి వైనాగరాజా ఎదుట విచారణకు రాగా ప్రభావతి తరపు న్యాయవాది శేఖర్ బాబు వాదనలు వినిపించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. అయితే ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితుడైన రాష్ట్ర పాసిక్యూషన్స్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ పోలీసుల తరపున వాదనలు వినిపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, అయితే ఈ కేసులో దర్యాప్తు అధికారి సెలవులో ఉండటంతో కేసు డైరీ తనకు అందలేదని కోర్టుకు తెలిపారు. ఇంప్లీడ్ పిటీషన్‌లో రఘురామకృష్ణంరాజు తరపు న్యాయవాది కావూరు గోపీనాథ్ తన వాదనలు వినిపించారు. కేసు డైరీ అందకపోవడంతో ముందస్తు బెయిల్ పిటీషన్‌పై వాదనలు సాగలేదు. రఘురామకృష్ణంరాజు వేసిన ఇంప్లీడ్ పిటీషన్‌పై ఈనెల 11న ఉత్తర్వులు జారీ చేస్తానని న్యాయమూర్తి పేర్కొన్నారు ముందస్తు బెయిల్ పిటీషన్ కూడా 11వ తేదీకి వాయిదా వేశారు.

యాప్ రుణ వేధింపులు... యువతి ఆత్మహత్యాయత్నం

తెనాలి అర్బన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆన్‌లైన్ యాప్ రుణ వేధింపులు.. యువతి ఆత్మహత్యయత్నానికి దారి తీశాయి. గుంటూరు జిల్లా తెనాలి టు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 7న మిస్సింగ్ కేసు నమోదు అయింది. రూరల్ మండలం కొలకలూరుకు చెందిన యువతి వెన్నెల తెనాలిలోని కంప్యూటర్ షాపులో పని చేస్తూ సినిమాకు వెళుతున్నానని చెప్పి ఈ నెల 5న తిరిగి ఇంటికి చేరలేదు. తల్లిదండ్రులు బంధువులను విచారించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ యువతి ఆన్‌లైన్‌లో రుణం రూ.15 వేలు తీసుకుని రూ.50 వేలు వరకు చెల్లించింది. అయినా కూడా ఆన్‌లైన్ యాప్ నిర్వాహకులు ఇంకా చెల్లించాలంటూ వేధింపులకు గురి చేయడం, ఫొటోలు సోషల్ మీడియాలో పెట్టేస్తామని బెదిరించడంతో శ్రీశైలం వెళ్లి ఆదివారం సాయంత్రం శిఖరం ప్రాంతం నుంచి అడవిలోకి దూకేసింది. అక్కడ పని చేసే సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సాయంత్రం వరకు గాలించిన యువతి ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం మళ్లీ గాలింపు చర్యలు చేపట్టి ఓ ప్రాంతంలో పడి ఉన్న యువతిని కనుగొన్నారు. ఆమె వద్ద నుంచి సమాచారం తెలుసుకుని కుటుంబ సభ్యులకు తెలిపారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి పోటీలు

పెదకూరపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జీఆర్‌సీఆర్‌కే శ్రీచైతన్య హైస్కూల్ ప్రాంగణంలో ఈ నెల 10, 11 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో వాలీబాల్, కబడ్డీ, షటిల్, బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయని జీఆర్‌సీఆర్‌కే స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు జి.కవిత సోమవారం తెలిపారు. గుత్తా రత్నచంద్ర రామకోటేశ్వరి మెమోరియల్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయని వివరించారు. ఈ పోటీలను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రారంభిస్తారని, విజేతలకు నగదు బహుమతితోపాటు ప్రోత్సాహక బహుమతులు అందిస్తారని వారు వివరించారు.

ఢిల్లీ పోలీసు పేరిట రూ. 9 లక్షలు స్వాహా

- మోసపోయిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు

బాపట్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సైతం సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి లక్షల రూపాయలు పోగొట్టుకున్నాడు. పట్టణ సీఐ ఆర్.అహ్మద్ జాని తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల పట్టణంలోని 1వ వార్డు బేతనీకాలనీకి చెందిన పాశం నాగేంద్ర సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీకు కొరియర్ పార్శిల్ వచ్చిందనీ, అందులో డ్రగ్స్ ఉన్నాయనీ, మేము ఢిల్లీ పోలీసులమంటూ బెదిరించారు. దీంతో ఆ ఉద్యోగి బెదిరిపోయాడు. బ్యాంక్ వివరాలు మొత్తం తెలుసుకొని 9 లక్షల 84 వేల రూపాయలు స్వాహా చేశారు. బాధితుడు చివరకు పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు పట్టణ సీఐ ఆర్.అహ్మద్ జాని సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బుల్లెట్ అదుపు తప్పి యువకుడు మృతి

కర్లపాలెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తనందాయపాలెంకు చెందిన శవనం చందు గోపిరెడ్డి బుల్లెట్ పైనుంచి పడి సోమవారం మృతి చెందాడు. ఎస్సై రంధ్ర తెలిపిన వివరాల మేరకు.. శవనం చందు గోపిరెడ్డి బుల్లెట్ వేసుకొని పేరలిలో తన స్నేహితుడిని వదిలి వస్తూ పెదగొల్లపాలెం శివారులో బుల్లెట్ అదుపు తప్పి పక్కన పొలాల్లో పడి మృతి చెందాడు. తండ్రి బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.25
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	98,107,118
చికెన్ విత్ స్కిన్	190.00
చికెన్ స్కిన్ లెస్	200.00





ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన మున్సిపాల్టీ ప్రజలకు సమస్యగా మారింది. నరసరావుపేటలోని పల్నాడు రోడ్డు నుంచి సత్తెనపల్లి రహదారికి ఉన్న బైపాస్‌ను కంపోస్టు యార్డుగా మార్చేసింది. పట్టణంలోని వ్యర్థాలను కంపోస్టు యార్డుకు తరలించకుండా బైపాస్ రహదారిలో వేస్తున్నారు. వ్యర్థాలు కుళ్లి దుర్గంధం వస్తుంది. వ్యర్థాలను తగల బెడుతుండటంతో ఈ రహదారిలో ప్రయాణించే వారు ఇబ్బంది పడుతున్నారు. ఎవరైనా సమస్యను సృష్టిస్తే మున్సిపాల్టీకి ఫిర్యాదు చేస్తాం. ఇక్కడ మున్సిపాల్టీయే సమస్యను సృష్టించడమేగాక, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి. ఇకనైనా రహదారిలో వ్యర్థాలను పోయకుండా చర్యలు తీసుకోవాలని ఈప్రాంత వాసులు కోరుతున్నారు.

- నరసరావుపేట, ఆంధ్రజ్యోతి

రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప మాలధారుడు మృతి



శివ రామ కోటిరెడ్డి(ఫైల్)

పెదకూరపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప మాల ధరించిన యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని 75 తాళ్ళూరు - పరస గ్రామాల మధ్య సోమవారం రాత్రి జరిగింది. మండలంలోని 75 తాళ్ళూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచి వజ్రాల పద్మావతి కుమారుడు శివ రామకోటిరెడ్డి(38) అయ్యప్ప స్వామి మాల ధరించి ఉన్నాడు. మండలంలోని కంభంపాడు గ్రామంలో జరిగే అయ్యప్ప పూజకు వెళ్లి తిరిగి గ్రామం వస్తున్న సమయంలో వెనుక నుంచి లారీ అతి వేగంగా వచ్చి ఢీకొనటంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని తండ్రి వెంకటరెడ్డి కూడా ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు.

బహిరంగ ప్రకటన

ICICI బ్యాంక్ సమోదిత కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, చాక్లి సర్కిల్ దగ్గర, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390 007. కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో డిసెంబర్ 20, 2024న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఏదేని రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అద్దంకి	
758405000858	చింతల నెహెమియా
శాఖ పేరు: ఆముదాలవలస	
735905000461	పెంకి సూర్యప్రసాద్
శాఖ పేరు: బాపులపాడు - హనుమాన్ జంక్షన్	
412805003131	తుంగళ్లపల్లి సిరి చైతన్య
శాఖ పేరు: చిలకలూరిపేట	
280505008473	ల్ రాజేష్
280505006272	పాలపర్తి జాన్ బాబు
280505007928	జంగా ఏడుకొండలు
280505007502	షేక్ [illegible]
280505005173	షేక్ [illegible]
280505007929	రంపటి జస్వంత్ సాయి
280505007911	తెల్ల వాణి ప్రసన్న
280505007927	తెల్ల వాణి ప్రసన్న
280505007960	మిన్నెకంటి లక్ష్మి
280505007986	మిన్నెకంటి లక్ష్మి
280505008556	తుక్కారి పార్వతి
280505008477	తిరువ్వోరుల్లూరి శశాంక్
280505008033	షేక్ కరిముల్
280505008042	రంపటి యోగేంద్ర బాబు
280505008074	పావులూరి అఖిల
280505008577	సుంకర సురేష్
శాఖ పేరు: చింతలపూడి	
285105000777	లింగయ్య ఉన్నావ
శాఖ పేరు: చీరాల	
067405012284	ఎరుకల సరస్వతి
067405014002	సింగనమల పల్లవి
067405013794	బిల్లీ భాజా అరాఫత్ ఖాన్
067405013810	వలుగుల నారాయణమ్మ
067405013822	కాళ్ల మహేంద్ర
శాఖ పేరు: దాంపూరు - గాజులదిన్నె	
424905001011	ఇందల మీనాక్షి
424905001101	ఇందల మీనాక్షి
శాఖ పేరు: గొల్లపూడి, ఆంధ్రప్రదేశ్	
363005004396	వేమిరెడ్డి చంద్ర
363005004448	బొల్లారు శ్రీలక్ష్మి
శాఖ పేరు: గుడివాడ	
061105007009	దీప్తి మధ కొమరపల్లి
061105006726	మాలతి వాగులపల్లి
061105006998	మాగంటి హైమావతి
061105007010	గానుగుల వాండు రంగారావు
శాఖ పేరు: గుంటూరు-కొత్తపేట	
664905602381	పి రవి
664905602408	ప్రత్తిపాటి సురేంద్ర బాబు
664905602390	గురిందపల్లి ఇంద్ర నీల్
శాఖ పేరు: గుంటూరు- పట్నంబజార్	
058905008415	షేక్ అబ్దుల్ రెహమాన్
058905009569	అడపాల శివ నాగేశ్వరరావు
శాఖ పేరు: జగ్గయ్యపేట	
179705006292	[illegible]
179705006230	భూక్య నాగరాజు నాయక్
179705006261	పాము భువనేశ్వరావు
179705006306	ముత్తినేని వీరమ్మ
శాఖ పేరు: కంభంపాడు	
307605000516	[illegible]
307605000518	కోల నరేష్
307605000528	అప్పిరెడ్ల స్వరూపరాణి
307605000594	నీలపాల రాధ
శాఖ పేరు: కందుకూరు	
069705020829	మద్దినేని మహేష్ బాబు
069705018644	ముద్ద పద్మజ
069705021254	ముద్ద పద్మజ
069705021420	ముద్ద పద్మజ
069705018790	గుత్తికొండ యోగేశ్వరరావు
069705022471	ఈర్లా మల్లికార్జున
069705021479	సురేష్ బాబు గొడపేరు
069705022453	సురేష్ బాబు గొడపేరు
069705020999	యనమల స్వప్న
069705021882	అమర వెంకట సుబ్బారావు
069705021991	యనమల స్వప్న
069705022523	పరుచూరి బాలగోపాల్
శాఖ పేరు: కనిగిరి	
069805011112	మొర్ల రామయ్య
069805012277	ఈర్ల బాల కోటేశ్వరరావు
069805017488	వెంబూరి యేసు
069805015122	షరీఫ్ [illegible]
069805015768	నాగుర్ వలి షేక్
069805017463	బాతుల వెంకట నరసయ్య
069805017652	సయ్యద్ ఖాదర్ భాష
069805018208	యెండ్లూరి విజయ రాణి
శాఖ పేరు: కావలి	
069305005185	గుంగుట్లం రవికుమార్
069305009205	చేకల సోమయ్య
069305013329	తాటిపర్తి దీపిక కుమారి
శాఖ పేరు: కొవ్వూరు	
377905002773	పాలకుర్తి కోటేశ్వరరావు
377905002778	గెల్లా ఏడుకొండలు
377905002930	తలారి రాదమ్మ
శాఖ పేరు: లేమలపాడు	
285005000416	పడుకుల్ల శ్రీనివాసరావు
శాఖ పేరు: మాచర్ల-ఆంధ్రప్రదేశ్	
377005004068	వంగ నాగరాజు
377005004004	ఏడుకొండలు దూదల
శాఖ పేరు: మచిలీపట్నం	
130905001571	సొంబశివరావు తలారి
130905002066	వల్లికొండ చార్లెస్ ప్రసన్న కుమార్
శాఖ పేరు: మదనపల్లె	
067305036048	కిరణ్ కుమార్ మునిరాజు
067305035970	శ్రీ ధన లక్ష్మి
శాఖ పేరు: మార్కాపూర్	
395105002042	షేక్ మస్తాన్ వలి
395105002819	షేక్ మస్తాన్ వలి
395105003133	షేక్ మస్తాన్ వలి
395105003865	బి రఘు నాద రెడ్డి
395105002435	కొండేటి వినోద్ కుమార్
395105003868	పెంటికల రాశయ్య
శాఖ పేరు: నందలూరు	
177505000640	తుమ్మల శ్రీధర్ కుమార్ గౌడ్
177505000541	సయ్యద్ జమీర్
177505000548	మడి కాలువ శివ రామమోహన్
177505000693	గుండికోట గంగా దేవి
శాఖ పేరు: నరసన్నపేట	
751905000474	ముత్తారి పాండు రంగారావు
751905000840	సుపల సుశీల
751905000873	వరుదు సతీష్ కుమార్
శాఖ పేరు: నరసరావుపేట	
067905019112	దొంతిరెడ్డి అంజిరెడ్డి
067905022562	చనుమోలు సుధారాణి
067905022552	గన్నిపూడి ఆనందరావు
శాఖ పేరు: నెల్లూరు	
631005022122	బి రఘునాధ రెడ్డి
631005021583	బి రఘు నాద రెడ్డి
631005022782	బి రఘు నాద రెడ్డి
631005020811	యాదవేరి సుధీర్
631005022662	నేటి సత్యనారాయణ రెడ్డి
631005022690	చదలవాడ శ్రీహరి
శాఖ పేరు: నూజివీడు	
198205005516	తుళ్లిపల్లి రఘువీర్ ప్రకాష్ శ్రీవాత్సవ
శాఖ పేరు: ఒంగోలు	
131305008931	రఘునాథ్ బాబు అయ్యవరపు
131305009031	రఘునాథ్ బాబు అయ్యవరపు
131305009075	పానుగోటి హరిభృష్ణ
131305009111	ధరణాసి అనంత లక్ష్మి
శాఖ పేరు: పలాస	
069905010928	గొల్లంగి నరసింహులు
069905010927	గొల్లంగి నరసింహులు
069905009720	బైనపల్లి భారతమ్మ
069905011033	సోరా మీనాక్షి
069905010924	మురపాల మురపాల భానుమతి
069905011530	గుంటు చిరంజీవి
069905011534	బైనపల్లి దొయ్య
శాఖ పేరు: పార్వతీపురం	
070105015908	మైలపల్లి సమ్మెస్
070105016008	జగన పవన్‌కుమార్
070105014187	మోదరం పురోహిత్
070105016088	బిడ్ శ్రీనాథ్
070105016135	యలగాడ జయప్రకాష్
070105016686	రాయల చిన్నయ్య
శాఖ పేరు: పెదవ పోలూరు	
285805000698	నెల్లూరు వెంకటేశ్వర్లు
285805000845	మొచర్ల శ్రీనివాసులు
285805000847	దాసరి ప్రభాకర్
285805000848	దాసరి ప్రభాకర్
285805000854	[illegible]
శాఖ పేరు: పోలంకి	
236805002028	అరిమపల్లి సతీష్ కుమార్
శాఖ పేరు: ప్రొద్దుటూరు	
067505013040	యర్రబోగోళ్ల రాజా
067505012788	సయ్యద్ ప్రవాజ్
067505012789	సయ్యద్ ప్రవాజ్
శాఖ పేరు: రైల్వే కోడూరు	
430605002744	హేమంత్ కుమార్ రెడ్డి మల్లిరెడ్డి
శాఖ పేరు: రాజాం	
378005003417	అర్నపోలు సుధాకర్
378005003381	ఉయ్యూరు గుణపతిరావు
378005003640	తాసప్ప వైకుంట రావు
378005003685	యొండమూరి సంతోష్
శాఖ పేరు: రాజంపేట	
067605003931	మెన్నూరు శ్రీనివాస బాబు
067605003980	మెన్నూరు శ్రీనివాస బాబు
067605004473	మెన్నూరు శ్రీనివాస బాబు
067605007712	రమేష్ బాబు బుడిగి
067605011155	తోపుగుంట గౌరి
067605010711	సయ్యద్ మహమ్మద్
067605010717	సయ్యద్ మహమ్మద్
067605010746	సయ్యద్ మహమ్మద్
067605011202	చీరుగొట్టు హరి
067605011215	గాలి పెంచలయ్య
శాఖ పేరు: రాయవెల్లి	
395705004135	[illegible]
395705004140	[illegible]
శాఖ పేరు: సత్తెనపల్లి	
285305000582	బొర్లగడ్డ నాగరాజు
285305000642	బొర్లగడ్డ నాగరాజు
285305000605	బొర్లగడ్డ నాగరాజు
శాఖ పేరు: శ్రీకాకుళం	
070005003621	పెద్ద రామదాసు
శాఖ పేరు: తణుకు	
044005009140	భరత్ కుమార్ రామిశెట్టి
శాఖ పేరు: తెనాలి	
253105005860	మల్లికార్జున పెమ్మసాని
253105005776	మల్లికార్జున పెమ్మసాని
253105006630	[illegible]
253105006096	[illegible]
253105005119	[illegible]
253105006422	ఘట్టమనేని నాగలక్ష్మి
253105006423	ఘట్టమనేని నాగలక్ష్మి
253105005824	[illegible]
253105006618	[illegible]
శాఖ పేరు: తూళ్లూరు, ఆంధ్రప్రదేశ్	
362605000587	అఖిల్ కుమార్ కోనూరు
362605000692	[illegible]
శాఖ పేరు: తిరువూరు	
395905002066	[illegible]
శాఖ పేరు: విజయవాడ భారతీ నగర్	
665205602894	[illegible]
శాఖ పేరు: విజయవాడ ఏలూరు రోడ్డు	
180305002443	[illegible]
శాఖ పేరు: విజయవాడ వన్ టౌన్	
030305006073	[illegible]
శాఖ పేరు: [illegible]	
032705007236	[illegible]
శాఖ పేరు: [illegible]	
186405002717	[illegible]
శాఖ పేరు: [illegible]	
220105000470	[illegible]
శాఖ పేరు: [illegible]	
057705002683	[illegible]
శాఖ పేరు: గద్వాల్	
092005010640	[illegible]
092005015619	[illegible]
శాఖ పేరు: [illegible]	
068205008920	[illegible]
శాఖ పేరు: [illegible]	
785505000968	[illegible]
785505001039	[illegible]
శాఖ పేరు: [illegible]	
431405002727	[illegible]
431405003916	[illegible]
431405004391	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
236205001559	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
111305004628	[illegible]
శాఖ పేరు: [illegible]	
070305013366	[illegible]
070305017266	[illegible]
070305017309	[illegible]
శాఖ పేరు: [illegible]	
068905020646	[illegible]
శాఖ పేరు: [illegible]	
279805001960	[illegible]
శాఖ పేరు: [illegible]	
248405000492	[illegible]
శాఖ పేరు: [illegible]	
068305021273	[illegible]
శాఖ పేరు: [illegible]	
325205000514	[illegible]
శాఖ పేరు: [illegible]	
131205008991	[illegible]
శాఖ పేరు: [illegible]	
379905005054	[illegible]
శాఖ పేరు: సిద్దిపేట	
069105022037	[illegible]
069105012640	[illegible]
069105019907	[illegible]
069105020506	[illegible]
069105020521	[illegible]
069105021999	[illegible]
069105020731	[illegible]
069105021578	[illegible]
069105021615	[illegible]
069105021663	[illegible]
069105022591	[illegible]
శాఖ పేరు: సూర్యాపేట	
280705008894	[illegible]
శాఖ పేరు: [illegible]	
379805008278	[illegible]
శాఖ పేరు: [illegible]	
222405000822	[illegible]
శాఖ పేరు: వికారాబాద్	
395805003231	[illegible]
శాఖ పేరు: వరంగల్-[illegible]	
488805000016	[illegible]

తేది : 10.12.2024
ప్రదేశం: బాపట్ల, గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఎన్‌టిఆర్, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, ఏలూరు, పార్వతీపురం మన్యం, అన్నమయ్య, వై.ఎస్.ఆర్., హైదరాబాద్, కరీంనగర్, జోగులాంబ గద్వాల్, రామగుండం, హుజూర్‌నగర్, నెల్లూరు, వరంగల్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, మాచెర్ల, విజయవాడ, మెదక్, సిద్దిపేట్, నల్గొండ, తాండూరు (ఆర్.ఆర్.జిల్లా)

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున



ఉద్యోగావకాశాలు

- గుంటూరు సిటీలోని కొత్తపేటలో పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. వసతి సౌకర్యం కలదు. సంప్రదించండి సెల్ నెం: 98661 32826, 9441121025. AJG-203744
- విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు 10th పాస్, 40 సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 94901 27118 AJG-203283

WANTED

ఉమ్మడి గుంటూరు జిల్లాలలో SE Circle పరిధిలో AP TRANSCO నందు పనిచేయుటకు High Skilled, Skilled అభ్యర్థులు కావలెను.

QUALIFICATIONS

High Skilled : Diploma EEE
Skilled : ITI Electricals
OC అభ్యర్థులకు 60% Marks, Age : 18 to 35 years.
BC, SC, ST అభ్యర్థులకు 50% Marks, Age : 18 to 40 years.
ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారము జరుగును.
ఆసక్తిగల అభ్యర్థులు 15 రోజులలోపు సంప్రదించ గలరు.

S&S ELECTRICALS GANAPAVARAM. 88853 55145 98666 36316

అమ్మకము

- హోటల్ ఎక్విప్‌మెంట్ - కిచెన్, కౌంటర్, డైనింగ్ ఫర్నిచర్, ఏ.సి (2), సి.సి.కెమేరాలు అమ్మకానికి కలవు. సంప్ర॥ సెల్ నెం: 86394 01135 FD-64

రియల్ ఎస్టేట్

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్

- మీ సొంత స్థలంలో మీకు నచ్చిన విధంగా చదరపు అడుగు రేటు ప్రకారం తీసుకొని పూర్తి కాంట్రాక్ట్ పద్ధతిలో గవర్నమెంట్ ఉద్యోగులకు మరియు బిజీ వ్యాపారులకు అన్ని రకాల కన్‌స్ట్రక్షన్స్ చేయబడును. వివరాలకు గుంటూరు. సెల్: 93907 05477, 99510 22982 RK-1880

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు 99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

PLOT FOR SALE

- 450 ఎకరాల వెంచర్ నందు 11 సెంట్ల భూమి కేవలం రూ. 5,00,000/- మాత్రమే. స్పాట్ రి. అవకాడో ఫ్రూట్ పై ప్రతి సం.లక్షల్లో ఆదాయం. గుంటూరు నుండి గంట ప్రయాణం. సంప్ర॥ 83175 28192. AAA-9637

FLAT FOR SALE

- గుంటూరు రత్నగిరి నగర్, పలకలూరు రోడ్‌లోని విజ్ఞాన్ కాలేజీ దగ్గర 2BHK ఫ్లాట్ 1050Sft. పడమర ఫేస్ కలిగిన ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సెల్: 9985800001. AJG-203595
- తాడేపల్లిలో ఫ్లోర్‌కి 2 ఫ్లాట్స్ చొప్పున నిర్మించిన 3 BHK & 4 BHK (4272 Sft.) లగ్జరీ ఫ్లాట్స్ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ 2 కార్‌పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 92464 95388 AJB-389

EDUCATION

- ఇంటర్ / డిగ్రీ పాసైనవారు B.Sc, B.Com, BA, MSc, MA లను ఆంధ్రా, SV యూనివర్సిటీలో పొందుటకై సంప్ర॥ శ్రీ సత్య సూర్య కాలేజీ, 2/1, కొబాల్డ్‌పేట, గుంటూరు. 93464 46079 AJG-203741

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

- బంగారం కొనబడును, బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర: 83338 33368 AJB-225409

సర్వీసెస్

కొనబడును


- గుంటూరు జిల్లా పరిసర ప్రాంతాలలో ప్లే స్కూల్స్ మరియు 1 నుండి 5వ తరగతి స్కూల్స్ మరియు డిగ్రీ కాలేజీలు అమ్మదలచిన వారు సంప్రదించగలరు. మా ఫోన్ నెంబర్ : 9966134446. AJG-203737

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	98852 71281
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్: 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

పేదలకు బియ్యం, రగ్గులు పంపిణీ

కర్లపాలెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం పంచాయతీ లంక కాల్వ కట్టపై నివాసం ఉంటున్న పేదలకు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం బియ్యం, రగ్గులను పెనుమెత్స శివాజీ అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరువీధుల రవికుమార్, కళ్యాణ్‌చౌదరి, మంతెన సతీష్‌కుమార్, చింతలపాటి రంగరాజు, పెనుమెత్స మల్లికార్జునరాజు, సామంతపూడి జగపతి రాజు, మంతెన నారాయణరాజు, పెనుమెత్స వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి, నీటి కుళాయి పన్ను వసూళ్ళు వేగవంతం చేయాలి : ఈవోపీఆర్డీ

పిట్టలవానిపాలెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 14 గ్రామపంచాయతీల లో కార్యదర్శులు నీటి కుళాయి, ఇంటి పన్నుల వసూళ్ళు వేగవంతం చేయాలని పిట్టలవానిపాలెం మండల ప్రజాపరిషత్ ఈవోపీఆర్డీ ఎ.ఎలీషాబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామపంచాయతీలకు చెందిన నీటికుళాయిల పన్నులు, ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామపంచాయతీ కార్యదర్శులకు సహకరించాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో

కర్లపాలెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న చిన్నారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్ఠికాహారాన్ని సక్రమంగా అందించేవిధంగా అంగన్‌వాడీ టీచర్‌లు వ్యవహరించాలని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని సమ్మెటవారిపాలెంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. చిన్నారులు సక్రమంగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

నేటి నుంచి శ్రీదత్తాత్రేయ జయంతి ఉత్సవాలు

బాపట్ల రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : శ్రీదత్తాత్రేయ స్వామి జయంతి 108వ వార్షికోత్సవం ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిర్వహించటం జరుగుతుందని శ్రీ శంకర విద్యాలయ సంఘం సభ్యులు తెలిపారు. శ్రీ శంకర విద్యాలయ కార్యాలయంలో సోమవారం పోస్టర్‌లను ఆవిష్కరించారు.

అధికారులకు శిక్షణ కార్యక్రమం

కొల్లూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల స్థాయి అధికారులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.నరసింహారావు సోమవారం తెలిపారు. మంగళ, బుధ వారాల్లో అన్ని గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న కార్యదర్శులు, ఏఎన్‌ఎం, వీఆర్వో, ఇంజనీరింగ్, హార్టికల్చర్, మండల స్థాయి అధికారులకు ఎల్ఎస్ డీజీఎస్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. గురు, శుక్రవారాల్లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసు, సర్వేయర్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. గ్రామ సచివాలయ సిబ్బంది శిక్షణకు హాజరయ్యే విధంగా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు.

నేడు టీడీపీ మండల సమావేశం

భట్టిప్రోలు (కొల్లూరు), డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ మండల విస్తృత స్థాయి సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు. భట్టిప్రోలులోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగే సమావేశానికి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో సాగునీటి, సొసైటీ ఎన్నికలు, పార్టీ సభ్యత్వ నమోదుపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

నేటి రెవెన్యూ సదస్సుకు సిసోడియా హాజరు

నగరం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సజ్జావారిపాలెంలో మంగళవారం నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులో రాష్ట్ర రెవెన్యూ ప్రధాన కార్యదర్శి సిసోడియా, కలెక్టర్ వెంకట మురళి, ఆర్డీవో రామలక్ష్మి పాల్గొననున్నట్లు తహసీల్దార్ జీ.నాంచారయ్య తెలిపారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యలను ఈ సదసుల్లో అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో డీటీ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

● కొల్లూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ సదస్సును మంగళవారం కొల్లూరు పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ డి.వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. సదస్సుకు జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరిబాబు, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి రాంబాలాజీ పాల్గొంటారన్నారు. భూవివాదాలు, తదితర సమస్యలపై అర్జీలు అందిస్తే పరిష్కరిస్తామన్నారు.

జూదరుల అరెస్టు

పిట్టలవానిపాలెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు పోలీసుస్టేషన్ పరిధిలోని ఖాజీపాలెం గ్రామ శివారు పొలాలలో పేకాటాడుతున్న నలుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.4,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చందోలు ఎస్‌ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో మండలంలోని 14 గ్రామపంచాయతీలలో ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

దివ్యాంగులకు సంకకర్రలు పంపిణీ

బాపట్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి దివ్యాంగులకు సోమవారం సంకకర్రలు పంపిణీ చేశారు. వైసీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు చల్లా రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో దివ్యాంగులకు ప్రత్యేక భవనాలు ఏర్పాటు చేయనున్నట్లు చల్లా రామయ్య తెలిపారు. ఈ సమావేశంలో మల్లెల మౌనిక, గుంజి ఏడుకొండలు, చల్లాపల్లి గోపి, కుక్కల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభించింది.. ప్రారంభోత్సవం చేసేది మేమే

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల పురపాలక సంఘం ఉన్నత పాఠశాల పరిధిలోని అదనపు తరగతి గదుల కోసం 2014లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణం ప్రారంభించటం జరిగిందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి నాడు-నేడు కింద వీటిని అభివృద్ధి చేశామని పేర్కొనటం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఆ కట్టడాలను తెలుగుదేశం ప్రభుత్వంలోనే ప్రారంభించామని, మళ్ళీ మేమే తిరిగి ప్రారంభోత్సవం చేస్తామని ఇందులో ఏమాత్రం సందేహంలేదని తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీని కోసం రూ.40 లక్షలు కేటాయించిందని, సంబంధిత కాంట్రాక్టర్‌లకు ఆ బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. 2014-2019 సంవత్సరంలో నిర్మాణం జరిగిన ఈ భవనాలను వైసీపీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. మళ్ళీ తిరిగి వాటిని తమ ప్రభుత్వమే పూర్తి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ భవనాలను సిద్ధం చేస్తామని వెల్లడించారు. వాస్తవం ఇదైతే ఆ భవనాలను మీ వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎలా అభివృద్ధి చేశారో అర్థం కావటంలేదని తెలిపారు. ఆరోపణలు చేసేముందు పూర్తిస్థాయి వాస్తవాలు ఉండాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో బాపట్ల అభివృద్ధికి ఎటువంటి భరోసా ఇవ్వలేదని కోన రఘుపతి అంటున్నారు. అది పూర్తిగా ప్రభుత్వ కార్యక్రమం.. విద్యావ్యవస్థను బలోపేతం చేసే ఏకైక కార్యక్రమం.. ఇందులో వేరే అంశాలకు అవకాశం లేదు. అయినప్పటికి బాపట్ల అభివృద్ధి కోసం, బాపట్ల మెడికల్ కళాశాల ఆవశ్యకతతో పాటు, 35 అంశాలతో కూడిన వివిధ శాఖల వివరణతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రాలు అందజేయటం జరిగిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బాపట్ల పర్యటనకు వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమ్మర్‌స్టోరేజి ట్యాంక్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని నరేంద్రవర్మ ప్రశ్నించారు? ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయంలో బాపట్ల అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని నరేంద్రవర్మ అన్నారు. హామీలిచ్చి అమలు చేయకుండా విస్మరించటం కూటమి ప్రభుత్వానికి చేతకాదు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంటుందో ప్రజలు తెలుసుకుంటారని తెలిపారు. ఖచ్చితమైన వాస్తవాలు ఉంటేనే ఆరోపణలు చేయాలన్న విషయాన్ని కోన రఘుపతి తెలుసుకుంటే మంచిదన్నారు. రైతులకు 23 శాతం తేమ ఉన్న పంటకు కూడా రూ.1700 వరకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పిస్తుందని దళారుల చేతిలో రైతులు మోసపోరాదని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

నిషేధిత భూముల జాబితా నుంచి తొలిగించిన భూముల దస్త్రాలన్నీ పునఃపరిశీలించాలి

● కలెక్టర్ వెంకటమురళి ● నీటి సంఘాల ఎన్నికలకు 11న నోటిఫికేషన్ విడుదల చేయాలి ● జీవోలపై అవగాహన లేకపోవటంపై మండిపాటు

బాపట్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నిషేధిత భూముల జాబితా నుంచి తొలిగించిన దస్త్రాలన్నీ అధికారులు పునఃపరిశీలన చేయాలని కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్‌లతో సోమవారం కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిషేధి త భూముల జాబితా నుంచి 3,034 ఎకరాలు తొలిగించగా ఇప్పటి వరకు 2,500 ఎకరాలను పరిశీలించినట్లు చెప్పారు. మూడు రోజుల్లో పరిశీలన ప్రక్రియ ముగించాలన్నారు. చుక్క ల భూమి 4,981 ఎకరాలు ఉండగా పరిశీలన ప్రక్రియ సత్వరమే చేపట్టాలన్నారు. 8 మండలాలలో అర్జీలు పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అర్జీలు పునరావృతం అవుతుంటే అధికారులు పట్టించుకోకపోవటం ఏమిటని నిలదీశారు. రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా ఉండరాదని హెచ్చరించారు.



ఆర్డీవోలు, తహసీల్దార్‌లతో సమీక్షిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

● భారీవర్షాల హెచ్చరిక నేపథ్యంలో ఈనెల 10, 11, 12 తేదీలలో వరిపంటకోతలు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశించారు. వరి కోత యంత్రాలు నడపరాదని ఈ మూడురోజుల్లో యంత్రాలు నడిపితే వాటిని స్వాధీనం చేసుకోవాలన్నారు. నీటి సంఘాల ఎన్నికలకు 11వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు 14వ తేదీన టీసీలకు ఎన్నికలు జరుగుతాయని, 17న డిస్ట్రిబ్యూటరి కమిటీకి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఆధార్ కార్డు లేని వారు 2,850 మందిని గుర్తించగా ప్రత్యేక డ్రైవ్ ద్వారా 1970 మందికి ఆధార్‌కార్డులు ఇవ్వటంపై సమీక్షించారు. మిగిలినవి త్వరగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలు, భూవివాదాలు లేని గ్రామంగా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ చెప్పారు.

● నీటి తీరువా పన్నులు లక్ష్యం మేరకు వసూళ్ళు చేయాలని కలెక్టర్ తెలిపారు. భూమి సాగుదారుల నుంచి 13.45 కోట్ల రూపాయలు డిమాండ్ ఉండగా వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అభివృద్ధిని కాంక్షిస్తూ పరిశ్రమల ఏర్పాటు కొరకు భూములు కేటాయించిన వాటిని పరిశీలించాలన్నారు. రెవెన్యూకు సంబంధించిన జీవోలపై తహసీల్దార్‌లకు అవగాహన లేకపోవటంపై కలెక్టర్ మండిపడ్డారు. మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌లుగా ఉన్న అధికారులకు కనీస అవగాహన లేకపోతే ఎలా పని చేస్తారని మందలించారు. జిల్లా వ్యాప్తంగా 35 సినిమా థియేటర్లు ఉండగా కేవలం 16 థియేటర్లకు మాత్రమే లైసెన్స్‌లు ఉండటంపై ఆరా తీశారు. తక్షణమే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. 10 రోజులలో తహసీల్దార్‌ల పనితీరులో పురోగతి కనిపించాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల, రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా, రామలక్ష్మి, కేఆర్‌ఆర్‌సీఎస్ డీసీ లవన్న, ఏవో సీతారత్నం, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

యాప్ వినియోగంలో ప్రతిభ చూపిన వారికి ప్రశంస



పసుమర్తి వనజ, పల్లం సరోజనీకి ప్రశంస పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల,డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ యాప్ వినియోగంలో పెర్ఫార్మర్‌గా నిలిచిన వారికి రాష్ట్ర అధ్యక్షుడు పల్లం శ్రీనివాసరావు ప్రశంసపత్రాలు పంపించారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ వారికి సోమవారం పార్టీ కార్యాలయంలో ప్రశంసపత్రాలు అందజేసి అభినందించారు. పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజనీ, పసుమర్తి వనజలకు ప్రశంసపత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, కొండుభొట్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండలు, పార్లమెంట్ మహిళా కార్యదర్శి కూచిపూడి ఝాన్సీరాణి పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల ఎంపికకు రాత పరీక్ష

బాపట్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల, పర్చూరు నియోజకవర్గాలలో ఖాళీగా ఉన్న 29 రేషన్ దుకాణాలు, బైఫర్కేషన్ చేసిన మూడు దుకాణాలకు సంబంధించి సోమవారం రాత పరీక్ష నిర్వహించారు. 37 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. బాపట్ల మున్సిపల్‌కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నిర్వహించిన ఈ పరీక్షకు 33 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. అధికారులు పరీక్ష తీరును పర్యవేక్షించారు.

పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం

బాపట్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఎంపీఎల్ ఎలిమెంటరి స్కూల్‌లో సోమవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులందరూ భవిత కేంద్రం సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఫిజియోథెరపిస్ట్ శ్రీధర్ మాట్లాడుతూ రెగ్యులర్‌గా ఫిజియోథెరపికి వచ్చిన వారిలో మార్పులను గురించి వివరించారు. ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ ఎస్కే ఆయేషా, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కరుణకుమారి, రమాదేవి, లక్ష్మీ తిరుపతమ్మ, డెఫ్ అండ్ డెమ్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అర్జీలు పునరావృతం కాకుండా చూడాలి : ఎస్పీ

బాపట్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్పీ తుషార్ డూడి అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుంచి 37 మంది అర్జీలు అందజేసి సమస్యలను ఎస్పీకి వివరించారు. అర్జీలను పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని చెప్పారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, భూమి వివాదాలకు సంబంధించిన అర్జీలు అందజేశారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్, ఇన్‌చార్జి సీఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ తుషార్ డూడి

చర్చి నిర్మాణానికి సహకారం

కర్లపాలెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం గ్రామపంచాయతీ బొద్దుకూరివారిపాలెం ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చర్చి పనులను సోమవారం బాపుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, టీడీపీ నాయకుడు ఎండీ మొహిద్దీన్‌బేగ్ సందర్శించారు. నిర్మాణ పనులకు మొహిద్దీన్‌బేగ్ 100 బ్యాగ్‌ల సిమెంట్ అందజేశారు. బాపుడా ఛైర్మన్ తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నక్కా లలితకుమారి, చర్చి కమిటీ నాయకులు బొద్దుకూరి భానుప్రకాష్, పరిశుద్ధరావు, ప్రభాకరరావు, బత్తుల నిరీక్షణరావు, విల్సన్‌బాబు, మంచాల చినబాబురావు, కొండమూడి నాగేశ్వరరావు, యామర్తి హేమచంద్రరావు, సంఘకాపరి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

కర్లపాలెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తనందాయపాలెంలో ఉపాధిహామీ పథకం ద్వారా పల్లెపండుగలో మంజూరైన రూ.10 లక్షలతో నిర్మాణం చేస్తున్న సిమెంట్ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ రావి రాంబాబురెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శవనం శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. రహదారి నిర్మాణం నాణ్యవంతంగా ఉండాలని సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రదీప్, అక్కల లీలా కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వీఆర్‌కు బాపట్ల రూరల్ సీఐ గంగాధరరావు

బాపట్ల రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల రూరల్ సీఐ కె.గంగాధరరావును వీఆర్‌కు ఉన్నత పోలీసు అధికారులు బదిలీ చేశారు. వివరాల్లోకి వెళితే ఈనెల 1వ తేదీన నగరం మండలానికి చెందిన బాలికను దేవరకొండపాలేనికి చెందిన కాగిత వినయ్‌కుమార్ సూర్యలంకకు తీసుకొచ్చి అత్యాచారానికి పాల్పడిన ఘటన చోటు చేసుకోవటంతో ఆ వ్యక్తిపై సీఐ పోక్సో కేసును నమోదు చేశారు. అయితే ఆ నిందితుడిని తండ్రి పూచి మీద ఇంటికి పంపించారు. మరుసటి రోజు స్టేషన్‌కు నిందితుడు రాకపోవటంతో తండ్రిని పిలిపించి సీఐ విచారణ చేపట్టారు. అయితే నిందితుడి తల్లి హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిపై నిర్లక్ష్యంగా ఉండటంతో సీఐ గంగాధరరావును వీఆర్‌కు ఐజీ బదిలీ చేశారు.

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం



రహదారులకు శంకుస్థాపన చేస్తున్న అనగాని శివప్రసాద్

రేపల్లె, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, గత పాలనలో గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. చెరుకుపల్లి మండలం పొదిలివారిపాలెం గ్రామంలో సీసీ రహదారులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలలోపే కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ నిధులు దారిమళ్ళించారని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పూషడపు కుమారస్వామి, మత్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, పంచాయతీరాజ్ శాఖాధికారులు పాల్గొన్నారు.

కల్లాల్లో ధాన్యాన్ని భద్రపరుచుకోవాలి : ఏడీఏ

రేపల్లె, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని తడవకుండా సురక్షిత ప్రాంతాలకు చేర్చుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీఏ ఆర్.విజయబాబు అన్నారు. ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వరి కోతలు వాయిదా వేసుకునేలా రైతులకు సూచించారు. పంట పొలాల్లో పోసిన వరినాడుమడులు ఉంటే ఒడ్డుకు చేర్చుకోవాలని సూచించారు. అల్పపీడన ప్రభావంతో దక్షిణ కోస్తాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖాధికారులు తెలిపారని, రైతులు ఇది గమనించి తమ పంటలను కాపాడుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న ఏడీఏ విజయబాబు

● చుండూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వాతావరణ శాఖ సూచనల మేరకు ఈ నెల 11, 12 తేదీలలో అల్ప పీడన ప్రభావంతో అధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతాంగం అప్రమత్తంగా ఉండాలని ఏవో ఆదాంబాబు సోమవారం తెలిపారు. మండలంలో ఆలస్యంగా వరి విత్తుకున్న భూముల్లో ఇంకా వరి కోతలు పూర్తి కాలేదు. ఈ రైతులు అల్పపీడనం దృష్టిలో ఉంచుకుని కోతలు కోయటం గాని, చేతికంది న ధాన్యాన్ని నిల్వ ఉంచుకోవడంలో జాగ్రత్తలు పాటించాలన్నారు అవసరమైన వారు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని ఏవో తెలిపారు.

యువతను మద్యానికి బానిస కాకుండా చూడాలి

● ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు

వేమూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో యువత మద్యానికి బానిస కాకుండా చూడాలని ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వరరావు ఆదేశించారు. వేమూరులోని ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో యువతకు ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులను తనిఖీ చేసి తిరిగి షాపులు నిర్వహించకుండా ఉండే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా షాపుల్లో మద్యం అమ్మకాలు జరిపితే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సందర్భంలో జంపనిలో బెల్టు షాపుపై దాడి చేసి 12 మద్యం బాటిల్స్‌ను స్వాధీనపరచుకుని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి నివేదికను కూడా పరిశీలించారు. వేమూరు ఏరియా సిఐ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ

వేమూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జంపని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్టీల్ భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ చుండూరు పెదమరియమ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆధ్యాత్మిక ప్రచార కర్త, అన్నసత్ర నిర్వాహకులు నిజాముద్దీన్, సంఘ నాయకులు కలవ మణికుమార్, పరిశుద్ధరావు, మేరీబాబు, చిన్న సుబ్రహ్మణ్యం, సత్యమూర్తి, సుబ్రహ్మణ్యం, లీలాగురునాథ్ ఆర్థిక సహాయం అందించారు. ఆర్యవైశ్య సం ఘ సభ్యులకు ప్రధానోపాధ్యాయురాలు జరీనా, ఉపాధ్యాయుడు భాషా కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడిగా ఉమామహేశ్వరరావు

భట్టిప్రోలు (కొల్లూరు), డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా సంఘస్తులందరూ సోమవారం ఆయనను ఎన్నుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, వాసవీ క్లబ్ అధ్యక్షుడు బూరెల సుబ్బారావు, నంబూరు నాగభూషణం, కె.రవికుమార్, ఎ.ఉపేంద్ర అధ్యక్షుడిని దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

బాపట్లరూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామానికి చెందిన గాయత్రి అనే విద్యార్థిని బాపట్లలోని ఒక ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నది. అయితే ఈనెల 7వ తేదీ నుంచి కనిపించకపోవటంతో విద్యార్థిని తల్లిదండ్రులు బాపట్ల రూరల్ పోలీసుస్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాల భవనాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాలి

● కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల భవనాల మరమ్మతులు, మౌలిక వసతుల ఏర్పాటు కు ప్రతిపాదనలు పంపాలని అధికారులను కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయాశాఖల అధికారులకు అర్జీలను అందజేసి త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వాటిని పీజీఆర్ఎస్‌లో కూడా నమోదు చేయాలని చెప్పారు. జిల్లా అధికారులు సంబంధిత శాఖల పరిధిలోని పనులను పూర్తి చేయటమే కాకుండా పూర్తయిన పనుల వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం అధికారులకు ఇచ్చిన లక్ష్యాలను నిర్దేశ సమయంలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో సున్నా నుంచి 5 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరికి ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రంలో నమోదు చేయాలని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారవేదికలో వచ్చిన 105 అర్జీలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో డీఆర్‌వో జి.గంగాధర్‌గౌడ్, డీఆర్‌డీఏ పీడీ పద్మావతి, డ్వామా పీడీ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ వెంకటేశ్వరరావు, ముఖ్య ప్రణాళికాధికారి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి జె.రాజాదెబోరా, జిల్లా మహి ళా శిశు సంక్షేమశాఖాధికారిణి కె.ఉమా, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో కృష్ణ, డీఎస్‌వో ఈబి విలియమ్స్, గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ వెంకటమురళి

అవినీతికి పాల్పడిన పంచాయతీ సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

బాపట్ల రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నగరం మండలం ఆలపర్రు గ్రామపంచాయతీ సర్పంచ్ అవినీతికి పాల్పడ్డాడని, అతనిపై చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్‌కు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భారతీయ జనతా పార్టీ జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు యాకతలి బేగ్, నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో విలేకర్లతో మాట్లాడుతూ ఆలపర్రు గ్రామపంచాయతీ సర్పంచ్ షైనా సుల్తానా గత ప్రభుత్వంలో అధికారం అడ్డుపెట్టుకొని పేద ప్రజల పొట్ట కొట్టి ఉపాధి పథకం కింద ఎన్నో వేల రూపాయలు అవినీతికి పాల్పడటం జరిగిందన్నారు. ఈ విషయంపై సంబంధితాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవటంతో కలెక్టర్‌కు సమస్యను వివరించటం జరిగిందన్నారు. తక్షణమే సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి కృషి చేస్తా : ఆర్డీవో



అర్జీలను పరిశీలిస్తున్న ఆర్డీవో రామలక్ష్మి

రేపల్లె, డిసెంబరు 9(ఆంధ్ర జ్యోతి) : ప్రజాసమస్యల పరిష్కార వేదికకు నాలుగు అర్జీలు అందాయని, విచారించి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. పట్టణంలోని 23వవార్డుకు చెందిన తోట శివకుమారి, దేవిశెట్టి శివనాగినికి ఇసుకపల్లి గ్రామపంచాయతీలో ఇంటి నివేశన స్థలం మంజూరైందని సదరు స్థలానికి రిజిస్ట్రేషన్ పట్టాలు ఇప్పించాలని కోరారు. పట్టణంలోని 16వ వార్డుకు చెందిన గద్దల శ్యామల ఇసుకపల్లి గ్రామంలో నివేశనస్థలం ఆక్రమణకు గురైందని, సదరు స్థలాన్ని సర్వే చేసి ఆక్రమణను తొలగించాలని కోరారు. వేమూరుకు చెందిన సజ్జావిశ్వనాథన్‌కు నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామ సర్వేనెం.96/3లో భూమి కలదని, సదరు భూమిని ఆన్‌లైన్ చేయాల్సిందిగా కోరారు. వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన రిటైర్డ్ కల్నల్ వి.రెడ్డియ్య చావలి గ్రామం సర్వేనెం.389/4 397/4లో గల ఎకరం ఐదు సెంట్ల భూమిని ఆన్‌లైన్ చేయాల్సిందిగా కోరారు. వీటిని పరిశీలించి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆర్డీవో వారికి హామీనిచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారవేదికను ఉపయోగించుకోవాలి : తహసీల్దార్

కర్లపాలెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని తహసీల్దార్ సుందరమ్మ అన్నారు. కర్లపాలెం తహసీల్దార్ కార్యక్రమంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మల్లేశ్వరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌వో మేరీ, ఇనకొల్లు పోలీసురావు పాల్గొనగా పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.



ప్రజా సమస్యల పరిష్కారవేదికలో పాల్గొన్న తహసీల్దార్ సుందరమ్మ, ఎంపీడీవో శ్రీనివాసరావు

సర్వేలను సకాలంలో పూర్తి చేయాలి : ఎంపీడీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శివన్నారాయణ

వేమూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు నిమిత్తంగా ప్రారంభించిన వివిధ సర్వేలను నిబంధనల మేరకు సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో శివన్నారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ భవనంలో సోమవారం పంచాయతీ సచివాలయాల కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీల పరిపాలన విధానంపై ప్రధానంగా పారిశుధ్య చర్యలు గుర్తింపుపై ప్రవేశపెట్టిన యాప్‌ను ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించాలన్నారు. ప్రతి గ్రామంలో చిన్న, పెద్ద వ్యాపారస్తులను గుర్తించి సంబంధించిన సర్వేను నిర్వహించాలన్నారు. ఇంటి పన్నులు సకాలంలో నూరుశాతం వసూలు చేయాల్సి ఉందన్నారు. స్వర్ణ పంచాయతీ డిజిటలైజేషన్ కార్యక్రమం హౌస్‌హోల్డ్ సర్వే 97 శాతం పైగా పూర్తి చేశారని, మిగతా పనిని మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలన్నారు. స్థానిక రోశయ్య మీటింగ్ హాలులో మంగళవారం నుంచి నాలుగు రోజులు పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అంశంపై నిర్వహించనున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు, సర్పంచ్‌లు తప్పక హాజరుకావాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డీ శేఖర్ మాట్లాడుతూ సాంకేతికపరమైన సమస్యలు ఏర్పడినప్పుడు అనుభవజ్ఞులైన సిబ్బంది ఒకరినొకరు సహకరించుకోవాలని సూచించారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే కార్యాలయానికి సమాచారం అందించాల్సిన అవసరం ఉందన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బాపట్ల బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **కనపర్తి సురేష్** గారి భార్య **కనపర్తి** [illegible] గారి ఆస్తిని తనఖా పెట్టుకొని **కనపర్తి సురేష్** గారు ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ సదరు **కనపర్తి సురేష్** గారికి ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు :** ప్రకాశం జిల్లా, చీరాల సబ్ డి. చీరాల మండలం, చీరాల మున్సిపల్ చీరాల పాత మున్సిపల్ 7వ వార్డు ఇప్పటి మున్సిపల్ 23వ వార్డు టి.యస్.వార్డు నెం. 7ను బ్లాకు నెం. 5ను, టియస్.నెం. 494, 498/1ను సరియగు చీరాల గ్రామం తాలూకు సర్వే నెం. 295ను ప్రస్తుత ఇ.నెం. 23-6-44ను ప్రాంతం [illegible] లోపలి భాగం ఉండేయున్న యేరియాలోని మాకు హద్దు [illegible] స్థలములో [illegible] ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు **తూర్పు :** అ. 20-00లు వెడల్పు గల రోడ్డు హద్దు అ. 33-06లు, **దక్షిణం :** గొట్టిపాటి రమేష్ బాబు గారి స్థలం హద్దు అ. 62-00లు, **పడమర :** రావి వెంకట రమణ గారి ఆస్తి [illegible] హద్దు అ. 30-00లు, **ఉత్తరం :** [illegible] గారికి విక్రయించిన స్థలం కొంత అ. 28-01లు అక్కడి నుండి మా తాలూకు నిల్వ స్థలం కొంత హద్దు అ. 33--11లు మొత్తం అ. 62-00లు. యీ హద్దుల మధ్య గల 220 చ.గలు లేక 183.92 చ.మీ.ల ఖాళీ నివేశన స్థలము. DOC NO : 5246/2016, S.R.O. చీరాల.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914.

పెదలంకలో మన కడియం



గంగాబోండాం కొబ్బరిమొక్కలు

భట్టిప్రోలు మండలం పెదలంకలోని నర్సరీలో వివిధ రకాల మొక్కలు

గతంలో మొక్కలు కావాలంటే తూర్పుగోదావరి జిల్లా కడియంకు వెళ్ళి రైతులు తెచ్చుకునే పరిస్థితి ఉండేది. ఇదంతా రైతులకు దూరా భారం.. ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడం గమనించి.. తొమ్మిదేళ్ల క్రితం బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం పెదలంకలో ఓ నర్సరీని వెంకట సురేంద్ర ఏర్పాటు చేశారు. వివిధ రకాల పండ్ల మొక్కలు లభించే ఈ నర్సరీ ద్వారా పలువురికి జీవనోపాధి కూడా లభిస్తోంది. వ్యవసాయంపై మక్కువతో ఈ ఆలోచన చేసిన వెంకటసురేంద్ర, మన ప్రాంతంలోనే నర్సరీ ఏర్పాటు చేశారు.

- 30 ఎకరాల విస్తీర్ణంలో.. 500 రకాల మొక్కలు
- రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు తెలంగాణాకూ మొక్కల సరఫరా
- రైతులకు గిట్టుబాటు ధరకే విక్రయం
- నలభై మందికి జీవనోపాధి



విత్తనాల ద్వారా మొక్కలు వృద్ధి



మొక్కలకు అంట్లు కడుగుతున్న రైతు



అమ్మకానికి సిద్ధం చేసిన పనసమొక్కలు



తైవాన్ జామ మొక్కలు

రేపల్లె, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అన్నపూర్ణగా పేరు గాంచిన ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా రైతులు పంటలు సాగుచేస్తుంటారు. ఏడు దశాబ్దాల కాలంలో వ్యవసాయరంగంలో ఎన్నోమార్పులు చోటు చేసుకున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. అందులో భాగంగానే సాంప్రదాయ వ్యవసాయం కంటే ఎక్కువమంది రైతులు ఉద్యాన వ్యవసాయం (హార్టీకల్చర్) వైపు మొగ్గుచూపుతున్నారు. ఈ విధానంలో పంటల సాగు వలన అధిక పోషక విలువలు, ఖనిజాలు లభిస్తాయి. పర్యావరణ పరి రక్షణకు, పచ్చదనం మెరుగుకు తోడ్పడుతుంది. అంతేగాక, నీటివసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో పండ్ల తోటలను సాగుచేయవచ్చు. రాయలసీమతో పాటు కోస్తా జిల్లాల్లో కూడా ఉద్యాన సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం పెదలంక గురించి తెలుసుకోవాలి. పెదలంకకు చెందిన వేములపల్లి వెంకటసురేంద్ర 30 ఎకరాల్లో అధునాత నర్సరీని ఏర్పాటుచేశారు. ఐదు వందలకు పైగా వివిధ రకాల మొక్కలు ఇక్కడ ఉన్నాయి. ఉన్నత విద్యావంతుడు అయిన సురేంద్ర, వ్యవసాయంపై మక్కువతో ఉద్యాన వ్యవసాయంపై మక్కువతో ఈ రంగంలోకి దిగారు.

గతంలో మొక్కలు కావాలంటే తూర్పుగోదావరి జిల్లా కడియంకు వెళ్ళి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ఈ నేపథ్యంలో ఆలోచన చేసిన వెంకట సురేంద్ర, మన ప్రాంతంలోనే నర్సరీ ఏర్పాటు చేయాలనుకున్నారు. అన్ని రకాల మొక్కలను అందుబాటులో ఉంచితే, రైతులకు దూరాబారము తగ్గుతుందని, ఇక్కడ నర్సరీ ఏర్పాటు చేస్తే కూలీలకు జీవనోపాధి కల్పించడంతో పాటు ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని భావించారు.

కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లో..

కృష్ణానది పరీవాహక ప్రాంతమైన పెదలంక గ్రామాల్లో రైతులు వాణిజ్య పంటలే కాకుండా లాభదాయకంగా ఉండే పండ్ల తోటలను సాగుచేస్తున్నారు. జామ, మామిడి, గంగిరేవు, బత్తాయి, సపోట, వాటర్‌యాపిల్, పుచ్చకాయ, కొబ్బరి, నిమ్మ తదితర పంటలను సాగుచేస్తున్నారు. రెండేళ్ల కష్టపడితే ముప్పై ఏళ్లపాటు ప్రతి ఏడాది ఆదాయాన్ని పెంపొందించుకునే విధంగా రైతులు ఆలోచన చేస్తున్నారు.

నర్సరీలో పలు రకాల మొక్కలు

నర్సరీలో విత్తనాల ద్వారా మొక్కలను తయారు చేయడంతో పాటు మొక్కలను పెంచేందుకు అంట్లు కట్టి మొక్కలను సిద్ధం చేస్తుంటారు. జామలో 20 రకాల మొక్కలు ఉన్నాయి. వాటిల్లో నాటుజామ అలహాబాద్ సఫే, తైవాన్‌జామ, తైవాన్ పింకు జామ, మధురసఫేరా, దావల్‌సఫేరా, ఫిషర్ సఫేదా లాంటి మొక్కలు నర్సరీలో ఉంచారు.

నేరేడులో రకాలు

నేరేడులో ఏడు రకాలు మొక్కలు ఉన్నాయి. వాటిలో నాటు నేరేడు మొక్కలకు గింజ ఎక్కువ ఉండటంతో గుజ్జు తక్కువగా ఉండటం వల్ల పూర్తిస్థాయిలో నేరేడు పండ్లు తినే పరిస్థితి లేదు. సీడ్‌లెస్ నేరేడులో ఐదు రకాల మొక్కలు ఉన్నాయి. వాటిల్లో ధూబ్‌దాల్, ఏ85, సీడ్‌లెస్ నేరేడు,సీఏఎస్ఎఫ్42 అనే మొక్కల్లో సీడ్‌లెస్‌వి ఉన్నాయి.

మామిడి మొక్కల్లో 20 రకాలు

మామిడిలో 20 రకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో బంగినపండ్లు, చిన్నరసాలు, పెద్దరసాలు, పందూరి, కొబ్బరిమామిడి, కొత్తపల్లి, కొబ్బరిదర్శహరి, హిమ్మైల్, కేసర్, అల్ఫాన్స్, అమరాపాని, మల్లిక, పునాసా, కాటిముని, ఎంగ్రిన్ ఆరెంజ్ వంటి రకాలు అందుబాటులో ఉంచారు.

ఐదడుగుల్లో కొబ్బరిమొక్కలు

గతంలో 30 నుంచి 50 అడుగుల కొబ్బరి చెట్లు ఉండేవి. కొబ్బరికాయలు కోయాలంటే నానా ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అందుకు భిన్నంగా ఐదు నుంచి ఏడు, పది అడుగులు లోపే కొబ్బరిచెట్లు ఎదిగేలా, దిగుబడి అధికంగా ఇచ్చే కొబ్బరి చెట్లు అందుబాటులోకి ఉన్నాయి. నాటుకొబ్బరి, గంగాబోండా, కేరళగ్రీన్, మలేషియన్, గంగాబోండా మొక్కలు ఇక్కడ లభిస్తాయి. ఐదడుగుల గంగాబోండా మొక్క రెండేళ్లలో దిగుబడి ఇస్తుంది. మొదటల్లో దిగుబడి తక్కువగా ఉన్నా ప్రతి ఏటా దాని దిగుబడి క్రమేపి పెరుగుతుంది. ఈ మధ్యకాలంలో ఈ తరహా మొక్కలను రైతులు, గృహయజమానులు పెంచుతున్నారు.

వివిధ రకాల పండ్ల మొక్కలు

నర్సరీలో దానిమ్మలో రెండు రకాల మొక్కలు ఉండగా సుపర్, భగవన్, నాటు దానిమ్మ, హైబ్రీడ్ దానిమ్మ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. సపోట మొక్కల్లో నాటు, పాట సపోట కాలపర్తి, బనానా సపోట, థైలాండ్ సపోటాలతో పాటు వాటర్ యాపిల్‌లో సీడ్‌లెస్ మొక్కలు స్టార్ ఫ్రూట్స్ పులుపు,తీపి మొక్కలు పనస మూడు రకాలు థైలాండ్ పిన్,బారయాన్‌జె33 మొక్కలు విక్రయిస్తున్నారు. టేకుచెట్లు, నిమ్మకాయ మొక్కల్లో బాలాజీ, నాటు, తైవాన్, బత్తాయిలో బత్తాయి, సద్గురి, మల్బాజఫా, మల్బాబర్రీ, వీఆర్తినాద్, బ్రెజిల్ బత్తాయి, రేగిపండ్లు, కాశ్మీర్‌యాపిల్, దాల్చినచెక్క, యాలకులు, సీతాఫలం, రామాఫలం, లక్ష్మణఫలం, చింతకాయచెట్లతో పాటు వివిధ రకాల పండ్లమొక్కలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు మారేడు చెట్లు, దాల్చినచెక్క వంటి మొక్కలు కూడా అందుబాటులో ఉన్నాయి.



మలేషియన్‌గ్రీన్ కొబ్బరిమొక్కలు



సంవత్సరంపాటు కాచే ఐదడుగుల పునాసా మామిడిమొక్కలు



నర్సరీలో మొక్కలకు నీరుపెడుతున్న సంరక్షకులు

నాణ్యమైన మొక్కలను అందించడమే లక్ష్యం

నర్సరీ యజమాని వెంకటసురేంద్ర



సీడ్‌లెస్ నేరేడు మొక్కలను చూపెడుతున్న రైతు సురేంద్ర

రైతులకు గిట్టుబాటు ధరలో నూటికి నూరు శాతం నాణ్యమైన మొక్కలను అందించటమే నా లక్ష్యం. వాతావరణంలో మార్పులకు అనుగుణంగా మారుతున్న కాలానుగుణంగా నాటుహైబ్రీడ్ కొత్తరకం మొక్కలను అందించేలా ప్రయత్నం చేస్తున్నాం. 30 ఎకరాల విస్తీర్ణంలో 40 మంది కూలీలతో తొమ్మిదేళ్లుగా నర్సరీ నడుపుతున్నాం. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, తెలంగాణా రాష్ట్రానికి కూడా మా నర్సరీ నుంచి మొక్కలు సరఫరా చేస్తున్నాం. మా నర్సరీలో రూ.50 నుంచి రూ.1000 వరకు మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు.

మరో ఎమ్మెల్సీ... వైసీపీకి గుడ్‌బై?

- మండలికి వెళ్లొద్దన్న ఆదేశాలను పాటించని ఏసురత్నం

(5వ పేజీ తరువాయి)

పోలీసు అధికారిగా మహిళలు, ప్రజా జీవితంలో ఉన్నవారి గౌరవాన్ని తగ్గించేలా, హీనంగా అటువంటి పోస్టులు పెట్టే వ్యక్తులు ఏ పార్టీ వారైనా శిక్ష అనుభవించాల్సిందే అని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ మాటలతో వైసీపీ పెద్దలు ఆయనపై మరింత ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అంతమాత్రమే కాకుండా వైసీపీ ఎమ్మెల్సీ ఈ మధ్య కాలంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరైన సమావేశాల్లో కూడా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడం వంటి వాటిపై వైసీపీ పెద్దలకు నచ్చనట్లు తెలుస్తోంది.

టీడీపీ నేపథ్యమే...

పల్నాడు జిల్లా గురజాలలో పుట్టిన ఏసురత్నంది మొదట నుంచి టీడీపీ నేపథ్యమే. ఆయన చాలా కాలం పాటు స్వర్గీయ నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబు నాయుడు వద్ద సెక్యూరిటీ అధికారిగా పనిచేశారు. వైసీపీ 2019లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సీటు కేటాయించటంతో ఆ పార్టీలో చేరారు. మూడు సార్లు దేశంలోనే అతి పెద్దదైన గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ గా పనిచేశారు.ఇప్పుడు వైసీపీ పెద్దల వైఖరిని ఆయన బహిరంగంగానే వ్యతిరేకి స్తున్నట్లు సమాచారం.

అటువైపే చూపు...

జనసేన నేతలు ఇప్పటికే పలుమార్లు ఆయన ఇంటికి వెళ్లి పార్టీలోకి రావాలని కోరినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ కూడా ఆయన గురించి ఇప్పటికే ఆరా తీసినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తం మీద వైసీపీ ఎమ్మెల్సీ ఏసురత్నం రేపో మాపో జనసేనలో చేరే అవకాశం మెండుగా కనిపిస్తున్నది.

సాగర్ ప్రాజెక్టుకు 69 వసంతాలు పూర్తి



నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ (ఫైల్)

- డిసెంబరు 10న అప్పటి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన
- కుడి, ఎడమల కాలువలతో తెలుగు రాష్ట్రాలకు నీరు
- విద్యుత్ ఉత్పత్తిలోనూ కీలక భూమిక
- మానవ శ్రమ నిర్మిత కట్టడంగా ఖ్యాతి

తెలుగు రాష్ట్రాల ప్రజల జీవనధారగా ఖ్యాతి గడించి.. వేలాది మంది ప్రజలు, రైతుల శ్రమశక్తితో నిర్మితమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన జరిగి ఈ ఏడాది డిసెంబరు 10వ తేదీ నాటికి 69 వసంతాలు పూర్తయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా.. రైతుల పాలిట కల్పతరువుగా విరాజిల్లుతున్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి 10-12-1955న అప్పటి మన తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు. సాగు, తాగునీటి అవసరాలను తీర్చడమే కాకుండా విద్యుత్ ఉత్పత్తిలోనూ కీలక భూమిక పోషిస్తూ బహుళార్థ సాధక ప్రాజెక్టుగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు పేరు గడించింది.

డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రూపకల్పనకు ఆనాటి ప్రముఖ ఇంజనీర్ కేఎల్ రావు, ముత్యాల జమీందార్ మహేశ్వరప్రసాద్‌ల ఆలోచనలే మూలమని చెప్పవచ్చు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి వేలాది మంది శ్రమజీవుల శ్రమశక్తి, వందలాది మంది ప్రాణార్పణలు నేటికీ మరువలేనివి. ఈ ప్రాజెక్ట్ 1970లో నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది. డ్యాం నిర్మాణ దశలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ మొట్టమొదటి చీఫ్ ఇంజనీరుగా పనిచేసిన మీర్ జాఫర్ అలి నిబద్ధత కొనియాడదగింది. ప్రపంచ రాతి నిర్మాణాల ప్రాజెక్టుల్లో కెల్లా నాగార్జున సాగర్ డ్యాం పొడవు, ఎత్తుల్లో ప్రథమస్థానంలో ఉండడం గమనార్హం. నాగార్జున సాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, ఇది 285 చ.కి.మీ. విస్తీర్ణం కలిగి 408 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని కలిగి ఉంది. గత ఐదు దశాబ్దాలుగా వచ్చిన వరదలకు రిజర్వాయర్‌లో పూడిక చేరడంతో సాగర్ ప్రాజెక్ట్‌లో నీటి నిల్వ సామర్థ్యాన్ని 312 టీఎంసీలుగా ప్రభుత్వం నిర్ధారించింది. అంటే సుమారు 96 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని రిజర్వాయర్ కోల్పోయింది.

● జవహర్ కెనాల్ ..

కుడి కాలువకు ఆనాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి 1956 అక్టోబరు 10న శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ కాలువకు ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 1967 ఆగస్టు 4న నీటిని విడుదల చేసి జాతికి అంకితమిచ్చారు. దీనిని జవహర్ కెనాల్ అని పిలుస్తారు. ఈ కాలువ గుంటూరు, ప్రకాశం జిల్లాలో సుమారు 203 కి.మీ. ప్రవహిస్తూ రైతన్నల ఆశాజ్యోతిగా వెలుగొందుతోంది. ఈ కాలువ కింద 11.74 లక్షల ఎకరాలుకు నీరందుతోంది. ఈ కాలువ కింద ఆయకట్టును 22 బ్లాకులుగా విభజించారు. వీటికి 9 బ్రాంచ్ కెనాల్స్ కలిగి 5342 కి.మీ. పంటలకు నీటిని అందిస్తోంది. దీనికితోడు ఫీల్డ్ ఛానల్స్ ద్వారా 14400 కి.మీ. పంటలకు నీరు అందుతోంది.

● లాల్‌బహదూర్ కెనాల్ ..

జై జవాన్.. జై కిసాన్ అని నినదించిన మాజీ ప్రధాని జ్ఞాపకార్థం సాగర్ ఎడమ కాలువకు లాల్ బహదూర్ కెనాల్ అని నామకరణం చేశారు. ఈకాలువకు 1959లో అప్పటి రాష్ట్ర గవర్నర్ బీమ్‌సేన్ సచార్ శంకుస్థాపన జరుపగా, కుడి కాలువతోపాటే ఇందిరాగాంధీ 1967 ఆగస్టు 4న ప్రారంభోత్సవం చేశారు. ఈ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీటిని అందిస్తోంది. మొత్తం 297 కి.మీ. పరిధిలోని పొలాలకు సాగు నీరు అందుతోంది. దీనికున్న 7 బ్రాంచ్ కాలువల ద్వారా 7722 కి.మీ., ఫీల్డ్ ఛానల్స్ ద్వారా 9654 కి.మీ. పంట పొలాలను సస్యశ్యామలం చేస్తుంది. వీటికి తోడు 26 క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలయ్యే నీటితో కృష్ణా డెల్టా ప్రాంత రైతులకు పంటలు పండించేందుకు ఉపయోగకరంగా ఉంది.

● జలవిద్యుత్ కేంద్రాలు

నాగార్జున సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్‌గా సేద్యపు నీటినే కాకుండా జలవిద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రంగా కూడా ప్రాముఖ్యతను పొందింది. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌పై నిర్మించిన 410 మెగావాట్ల ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, కుడి కాలువపై 90 మెగా వాట్ల జలవిద్యుత్ కేంద్రం, ఎడమ కాలువపై 60 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రాలను నిర్మించారు. వీటికితోడు కుడి కాలువపై హైడల్ పవర్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ రాష్ట్రంలో సాగు, తాగునీటితోపాటు విద్యుత్ కొరతను కూడా తీరుస్తోంది.



నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ శంకుస్థాపన నాటి దృశ్యం

సామాన్యులకు అందుబాటులో ఇసుక



- కేవలం లోడింగ్, రవాణ ఛార్జీలు మాత్రమే వసూలు
- దూరాన్ని బట్టి టన్ను రూ.550 నుంచి రూ.575
- ట్రాక్టర్ రూ.4,500, చిన్న లారీ రూ.7500, 10 టైర్ల లారీ రూ.17 వేలు

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నెల క్రితం కొండెక్కి కూర్చున్న ఇసుక ధర దిగొచ్చింది. వైసీపీ ప్రభుత్వంలో వలే సీనరేజ్ ఛార్జీలు వసూలు చేయకపోతుండడం, స్టాక్‌యార్డులు, రీచ్‌ల వద్ద టీడీపీ కూటమి ప్రభుత్వం పుష్కలంగా ఇసుక అందుబాటులో ఉంచుతుండడంతో ధర నేల చూపులు చూస్తున్నది. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా టన్ను రూ. 550కి వచ్చేసింది. బల్క్ ఆర్డర్స్‌కి అయితే టన్ను రూ. 500కే సరఫరా చేయడానికి ఇసుక సప్లయర్లు పోటీ పడుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో ట్రాక్టర్లు, లారీలు, 10 టైర్ టిప్పర్లు గుంటూరు నగరంలో ఏ మారుమూల ప్రాంతానికి అయినా వస్తుండడంతో డిమాండ్ అనేది ఇప్పుడు లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వ హయాంతో పోల్చుకొంటే దాదాపుగా 50 శాతం వరకు ఇసుక ధర తగ్గినట్లు బిల్డర్లు చెబుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుకపై సీనరేజ్ వసూలు చేయడంతో సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. ఒక దశలో పెద్ద లారీ ఇసుక రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు కూడా వసూలు చేశారు. దాంతో భవన నిర్మాణ రంగం కుదేలైపోయింది. వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడి ఆందోళనలు నిర్వహించారు. అయినప్పటికీ ఇసుకని సామాన్యులకు అందుబాటులోకి తీసుకురాకుండా బడా సంస్థలకు కాంట్రాక్టులు ఇచ్చింది. మరోవైపు ఎన్నికలకు ఏడాది ముందు నుంచే జిల్లా వ్యాప్తంగా ఇసుక రీచ్‌లను అప్పటి వైసీపీ ఎమ్మెల్యేలు చెరబట్టి రూ. కోట్లు పోగేసి తాడేపల్లి క్యాంపు ఆఫీసుకు చేరవేశారు. ఎన్నికల్లో ఓటర్లకు ఆ నగదుని పంచి గెలుపొందాలని చూశారు. అయితే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుకపై ఎలాంటి సీనరేజ్ లేకుండా చేసింది. అయితే స్టాక్‌యార్డుల్లో ఉన్న నిల్వలు అయిపోవడం, ఆ వెంటనే కృష్ణానదికి నెలల తరబడి వరద ప్రవాహం కొనసాగినందున నెల క్రితం వరకు కూడా ధర అందుబాటులో లేకుండా పోయింది. అయితే ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టి ట్రాక్టర్లు, యడ్లబండ్లు వాగులు, వంకల వద్దకు వెళ్లి ఇసుక సొంతంగా తెచ్చుకొనేలా అనుమతులు మంజూరు చేసింది. మరోవైపు రీచ్‌ల వద్ద కూడా పుష్కలంగా ఇసుకని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో దాదాపుగా టన్ను రూ. వెయ్యికి పైగానే ధర ఉండగా నేడు సగానికి సగం దిగి వచ్చింది. ట్రాక్టర్‌లో దాదాపుగా 6 టన్నుల వరకు ఇసుకని పోసుకొచ్చి రూ. 4,500లకే గుంటూరు నగరంలో అన్‌లోడింగ్ చేస్తున్నారు. లారీలలో 11 నుంచి 12 టన్నుల ఇసుకని లోడింగ్ చేసి రూ. 7500లకు డోర్ డెలివరీ చేస్తున్నారు. 10 టైర్ల టిప్పర్‌లలో ఏకంగా 30 టన్నుల ఇసుకని నింపి తీసుకొస్తున్నారు. ఇవి ఎక్కువగా బిల్డర్లు బుకింగ్ చేసుకొంటున్నారు. రూ. 17 వేలకే టిప్పర్లు సరఫరా చేస్తున్నారని బిల్డర్లు తెలిపారు. దీంతో నిర్మాణ రంగం మళ్లీ ఊపందుకొన్నది. ఇటీవలే శంకుస్థాపనలు పెద్ద సంఖ్యలో గుంటూరు నగరంలో జరిగాయి. వాటన్నింటిలో ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. దీనంతటికి కారణం ఇసుక ధర అందుబాటులోకి రావడమే.

15న జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా విజయవాడ రాక

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా ఈ నెల 15వ తేదీన విజయవాడ రానున్నట్లు ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర కార్యదర్శి దర్శనపు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన గుంటూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14,15 తేదీల్లో విజయవాడలో ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు విజయవాడలోని సిద్ధార్థ అకాడమీ, రెండో రోజు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4.30 నిమిషాల వరకు ఈ సమావేశాలు జరుగుతాయన్నా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీ య ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా, అతిధులుగా సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ కే శ్యామ్‌ప్రసాద్, సమరస త సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు తాళ్లూరి విష్ణువు, ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్. పరశురాం, రాష్ట్ర అధ్యక్షుడు గరికిముక్కు సుబ్బయ్య హాజరవుతారని వెల్లడించారు.

10 శాతం గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పూర్తి

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 10 శాతం గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పూర్తి అయింది. గత శుక్రవారం ప్రారంభమైన ఈ సదస్సులు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కలిపి సోమవారం సాయంత్రానికి 84 గ్రామాల్లో పూర్తి అయ్యాయి. బాపట్ల జిల్లాలో 277 గ్రామాలకు 35, గుంటూరులో 198 గ్రామాలకు 16, పల్నాడు జిల్లాలో 366 గ్రామాలకు 33 చోట్ల సదస్సుల నిర్వహణ పూర్తి అయినట్లు ప్రభుత్వం గణాంకాలను విడుదల చేసింది. వీటికి స్పందన బాగా ఉన్నట్లు ప్రకటించింది. బాపట్ల జిల్లాలో 4360, గుంటూరులో 1850, పల్నాడు జిల్లాలో 7260 మంది ప్రజలు ఈ సదస్సులకు హాజరై భూములకు సంబంధించిన పత్రాలు, మ్యాపులు పరిశీలించారు.

సాగునీటి సంఘాల ఎన్నికలకు...రేపు నోటిఫికేషన్

(5వ పేజీ తరువాయి)

మేడికొండూరు, పెదకూరపాడు, అమరావతి, ఫిరంగిపురం, గుంటూరు, పొన్నెకల్లు, లింగంగుంట్ల, చిలకలూరిపేట-1,2, పెదనందిపాడు, సంతగుడిపాడు, రొంపిచర్ల, గంటావారిపాలెం, వినుకొండ, చీకతీగలపాలెం, ఐనవోలు, త్రిపురాపురం, ములకలూరు, సంతమాగులూరు, కొమ్మాలపాడు డీసీలు ఉన్నాయి.

కృష్ణా పశ్చిమ డెల్టాలో డీసీల వివరాలు

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కృష్ణా పశ్చిమ డెల్టాలో మొత్తం 21 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. వాటిల్లో వేమూరు, కొల్లూరు, వెల్లటూరు, రేపలె, మోర్తోట, దుగ్గిరాల, తెనాలి, గోవాడ, కూచిపూడి, పీవీ పాలెం, జాగర్లమూడి, పొన్నూరు-1, పొన్నూరు-2, పొన్నూరు-3, బాపట్ల-1, చేబ్రోలు, బాపట్ల-2, చీరాల, చినగంజాం, తక్కెళ్లపాడు, పల్లపాడులకు ఎన్నికలు జరగబోతున్నాయి.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు, సిబ్బందికి శిక్షణను పూర్తి చేశారు. ఎన్నికల సామగ్రిని కూడా సిద్ధం చేశారు. గ్రామల్లో ఒక వైపు రైతులు వరి కోతల బీజీలో ఉండగా మరోవైపు ఎన్నికలు జరుగుతున్నాయి. పల్లెల్లో నీటి సంఘాల ఎన్నికల సందడి నెలకొంది. రానున్న వారం రోజుల్లో ఎన్నికల ప్రక్రియ ముగియనున్నది.

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీలు

రాజకీయ పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా స్వీకరిస్తుండటంతో ఏకగ్రీవ ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జనవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎం చంద్రబాబు ఎన్నికలపై చేసిన కామెంట్స్ నేపథ్యంలో ఎమ్మెల్యేలు ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏకగ్రీవ ఎన్నికలు జరిగేలా కూటమి కసరత్తు చేస్తోంది. గతంలో ఎక్కువ నీటి సంఘాలకు ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. ఈ సారి కూడా అదే స్థాయిలో ఏకగ్రీవాలు జరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

మరో ఎమ్మెల్సీ.. వైసీపీకి గుడ్‌బై

(5వ పేజీ తరువాయి)

మండలికి వెళ్లొద్దన్న ఆదేశాలను పాటించని ఏసురత్నం

పోలీసు అధికారిగా మహిళలు, ప్రజా జీవితంలో ఉన్నవారి గౌరవాన్ని తగ్గించేలా, హీనంగా అటువంటి పోస్టులు పెట్టే వ్యక్తులు ఏ పార్టీ వారైనా శిక్ష అనుభవించాల్సిందే అని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ మాటలతో వైసీపీ పెద్దలు ఆయనపై మరింత ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అంతమాత్రమే కాకుండా వైసీపీ ఎమ్మెల్సీ ఈ మధ్య కాలంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరైన సమావేశాల్లో కూడా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడం వంటి వాటిపై వైసీపీ పెద్దలకు నచ్చనట్లు తెలుస్తోంది.

టీడీపీ నేపథ్యమే...

పల్నాడు జిల్లా గురజాలలో పుట్టిన ఏసురత్నంది మొదట నుంచి టీడీపీ నేపథ్యమే. ఆయన చాలా కాలం పాటు స్వర్గీయ నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబు నాయుడు వద్ద సెక్యూరిటీ అధికారిగా పనిచేశారు. వైసీపీ 2019లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సీటు కేటాయించటంతో ఆ పార్టీలో చేరారు. మూడు సార్లు దేశంలోనే అతి పెద్దదైన గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ గా పనిచేశారు. ఇప్పుడు వైసీపీ పెద్దల వైఖరిని ఆయన బహిరంగంగా నే వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం.

అటువైపే చూపు...

జనసేన నేతలు ఇప్పటికే పలుమార్లు ఆయన ఇంటికి వెళ్లి పార్టీ లోకి రావాలని కోరినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ కూడా ఆయన గురించి ఇప్పటికే ఆరా తీసినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తం మీద వైసీపీ ఎమ్మెల్సీ ఏసురత్నం రేపో మాపో జనసేన లో చేరే అవకాశం మెండుగా కనిపిస్తున్నది.

సాగునీటి సంఘాల ఎన్నికలకు...రేపు నోటిఫికేషన్

(5వ పేజీ తరువాయి)

మేడికొండూరు, పెదకూరపాడు, అమరావతి, ఫిరంగిపురం, గుంటూరు, పొన్నెకల్లు, లింగంగుంట్ల, చిలకలూరిపేట-1,2, పెదనందిపాడు, సంతగుడిపాడు, రొంపిచర్ల, గంటావారిపాలెం, వినుకొండ, చీకటీగలపాలెం, ఐనవోలు, త్రిపురాపురం, ములకలూరు, సంతమాగులూరు, కొమ్మాలపాడు డీసీలు ఉన్నాయి.

కృష్ణా పశ్చిమ డెల్టాలో డీసీల వివరాలు

గుంటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కృష్ణా పశ్చిమ డెల్టాలో మొత్తం 21 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. వాటిల్లో వేమూరు, కొల్లూరు, వెల్లటూరు, రేపల్లె, మోర్తోట, దుగ్గిరాల, తెనాలి, గోవాడ, కూచిపూడి, పీవీ పాలెం, జాగర్లమూడి, పొన్నూరు-1, పొన్నూరు-2, పొన్నూరు-3, బాపట్ల-1, చేబ్రోలు, బాపట్ల-2, చీరాల, చినగంజాం, తక్కెళ్లపాడు, పల్లపాడలకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు, సిబ్బందికి శిక్షణను పూర్తి చేశారు. ఎన్నికల సామగ్రిని కూడా సిద్ధం చేశారు. గ్రామల్లో ఒక వైపు రైతులు వరి కోతల బీజీలో ఉండగా మరోవైపు ఎన్నికల జరగుతున్నాయి. పల్లెల్లో నీటి సంఘాల ఎన్నికల సందడి నెలకొంది. రానున్న వారం రోజుల్లో ఎన్నికల ప్రక్రియ ముగియనున్నది.

ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పార్టీలు

రాజకీయ పార్టీలు ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా స్వీకరిస్తుండటంతో ఏకగ్రీవ ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జనవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎం చంద్రబాబు ఎన్నికలపై చేసిన కామెంట్స్ నేపథ్యంలో ఎమ్మెల్యేలు ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎకగ్రీవ ఎన్నికలు జరిగేలా కూటమి కసరత్తు చేస్తోంది. గతంలో ఎక్కువ నీటి సంఘాలకు ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. ఈ సారి కూడా అదే స్థాయిలో ఏకగ్రీవాలు జరగుతుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

మట్టి దోపిడీ జరగకుండా పటిష్ఠ చర్యలు

దర్శి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): దర్శి ప్రాంతంలో మట్టి దోపిడీ జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు గనులు, భూగర్భశాఖ అధికారి ఎం.విష్ణువర్ధన్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'మట్టి దోపిడీపై చర్యలు నిల్' శీర్షికన సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దర్శి ప్రాంతంలోని లంకోజనపల్లి, చందలూరు, తానంచింతల, వెంకటచలంపల్లి కొండల మట్టిని, బొట్లపాలెం రెవెన్యూలోని పశువులమేత పోరంబోకు భూమిలోని మట్టిని గత వైసీపీ ప్రభుత్వంలో కొల్లగొట్టారు. దీనిపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి భవిష్యత్తులో మట్టి దోపిడీ జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కుమార్తె మృతిపై ఆందోళన

- పుట్టింటి నుంచి ఆస్తి తేలేదని హత్య చేసినట్లు ఆమె తల్లిదండ్రులకు అనుమానం
- పోలీసులకు ఫిర్యాదు
- విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్


కుటుంబ సభ్యులతో నవ్య భవాని(ఫైల్)


చీరాల ఏరియా హాస్పిటల్ వద్ద ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు

చీరాలటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మెట్టినింట్లో వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో బంధువులు ఆందోళనకు దిగారు. ఆమె బంధువులు తెలిపిన వివరాల మేరకు.. కారంచేడు మండలం కుంకులమర్రు గ్రామానికి చెందిన కొమ్మోజు నాగవెంకట బ్రహ్మం హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. అక్కడ విధులు నిర్వహిస్తూ బీహెచ్‌ఎల్‌కు చెందిన పెద్దప్రోలు నవ్యభవానీతో పరిచయం పెంచుకున్నాడు. అది కాస్త ప్రేమగా మారడంతో విషయం పెద్దల దగ్గరకు చేరింది. ఆ సమయంలో భవానీ తల్లిదండ్రులు పెళ్లికి నిరాకరించారు. తర్వాత పెద్దలు భారీగానే ముట్టజెప్పి లాంఛనంగా పెళ్లి చేశారు. వీరికి బాబు, పాప జన్మించారు. ప్రస్తుతం అతను కుంకలమర్రులో రెస్టారెంట్ నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో బ్రహ్మం తన భార్య తరఫున ఉన్న ఇంటిని తన పేరు మీద రాయాలని బెదిరింపులకు పాల్పడ్డాడు. అందుకు షుగర్ వ్యాధితో బాధపడుతున్న తండ్రి శ్రీనివాస్, కేన్సర్‌తో బాధపడుతున్న తల్లి లక్ష్మీపార్వతి సహకరించలేదు. దీంతో కుటుంబంలో కలతలు చోటుచేసుకున్నాయి. ఇదిలా ఉండగా ఆదివారం మధ్యాహ్నం మీకుమార్తె మెట్లు మీద జారిపడి చనిపోయినట్లు బ్రహ్మం ఫోన్ చేసి చెప్పాడు. ఆశ్చర్యపోయిన కుటుంబ సభ్యులు బంధువులతో కుంకులమర్రు చేరుకున్నారు.

ఉరివేసుకుని మరణించినట్లు చిత్రీకరణ

కుమార్తె మరణవార్త విని కుంకులమర్రు చేరుకున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆరాతీయగా, ఉరివేసుకుని మరణించినట్లు చెప్పారు. అనుమానం వచ్చి స్థానికులను అడగ్గా.. ఉదయమే కుమార్తె మరణిస్తే సమాచారం మధ్యాహ్నం అందించడంపై మృతిపై అనుమానాలు పెరిగాయి. దీంతో ఎస్సై వెంకటరావుకు ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టానికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ నేపథ్యంలోనే నవ్యభవానీ మృతిపై ఆమె బంధువులు సోమవారం ఉదయం నుంచి చీరాల ఏరియా హాస్పిటల్ వద్ద ఆందోళనకు దిగారు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నట్లు ఆరోపించారు. ఘటనకు పోలీసులు కూడా కప్పిపుచ్చేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డీఎస్పీ మొయిన్‌ను కలిసి ఎస్సైపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై విచారించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి


ముండ్లమూరు పోలీసు స్టేషన్‌లో డ్రోన్ కెమేరాను ప్రారంభిస్తున్న దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్ తదితరులు

ముండ్లమూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు పోలీసు స్టేషన్‌కు సోమవారం దర్శి మండలం రాజంపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు తానికొండ వెంకటరావు డ్రోన్ కెమెరాను అందజేశారు. ఈసందర్బంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ నేరాల కట్టడికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈక్రమంలో సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్‌లను ఉపయోగించి ఎలాంటి నేరం కూడా జరగకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. నేరాలు, రోడ్డు ప్రమాదాలతో పాటు వివిధ ఘటనలలో వెంటనే నేరం చేసిన వారిని గుర్తించేందుకు డ్రోన్ కెమెరా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డ్రోన్ కెమెరా దాత వెంకటరావును ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు చెప్పారు.

కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ లలిత్‌సాగర్, సీఐ రామారావు, ఎస్‌ఐలు వై.నాగరాజు, మురపాటి శ్రీనివాస రావు, సోమేపల్లి శ్రీనివాసరావు, కోడిగ మస్తాన్‌రావు, మేదరమెట్ల వెంకటరావు, వేముల పద్మజాన కిరామయ్య, కూరపాటి నారాయణస్వామి, గజ్జల సుబ్బారెడ్డి, పాల పర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసిన్ డిమాండ్



ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

కనిగిరి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసిన్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో తీసుకున్న కార్మికులను ఆప్కాస్ లో నమోదు చేసి జీతాలు చెల్లించాలన్నారు. చనిపోయిన, రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబసభ్యులను చేర్చుకోవాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్కువ మందితో ఎక్కువ పనిచేయించటం దుర్మార్గమన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అవసరమైనంత మంది పారిశుధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు గుజ్జుల బాలిరెడ్డి, సీపీఐ నాయకుడు జీపీరామారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోటయ్య, అశోక్, కిరణ్, సుబ్రహ్మణ్యం, మస్తాన్, శేషయ్య, ఇమాం హుస్సేన్, తాజుద్దీన్, ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి ఆక్రమణ

- రాకపోకలకు ఇబ్బందులు
- సిద్ధాయిపాలెం గ్రామస్థుల ఆందోళన


రహదారి స్థలం ఆక్రమించారని ఎంపీడీవోకు విన్నవిస్తున్న సిద్ధాయిపాలెం గ్రామస్థులు

దొనకొండ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రజలు రాకపోకలు జరుపుకునే రహదారిని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆక్రమించుకోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈమేరకు సోమవారం సిద్ధాయిపాలెం గ్రామస్థులు ఎంపీడీవోకు తమగోడు వెళ్లబోసుకున్నారు. గ్రామానికి చెందిన వ్యక్తి ప్రజలు రాకపోకలు జరుపుకునే రహదారిపై మట్టికుప్పలు పోశారు. ట్రాక్టర్‌ను దారికి అడ్డంగా పెట్టి రాకపోకలు జరగకుండా దౌర్జన్యంగా అడ్డగిస్తున్నాడని మందగిరి ఇన్నయ్య తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయమై న్యాయం చేయాలంటూ రెండుసార్లు జిల్లా అధికారులు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం లేదన్నారు. ఇటీవల వీఆర్వో వచ్చి పరిశీలించాడేగాని ఎటువంటి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్తే, తమకు సంబంధంలేదని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నట్టు వారు తెలిపారు. రాకపోకలు జరుపుకునే దారిని ఆక్రమిస్తే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎవరికి వారు మౌనంగా వ్యవహరిస్తుండటంతో న్యాయం కోసం తాము ఎవరిని ఆశ్రయించాలో అర్థంకావడంలేదని వాపోయారు.

స్పందించిన ఎంపీడీవో శ్రీదేవి సమస్యను తహసీల్దార్‌తో ఫోన్‌లో చర్చించారు. తహసీల్దార్ సూచనల మేరకు గ్రామ కార్యదర్శి డేవిడ్, రెవెన్యూ సిబ్బంది వీలైనంత త్వరలో వచ్చి పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

విద్యుత్ శాఖ అధికారుల తనిఖీ


తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

తర్లుపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలం లో విద్యుత్‌శాఖ అధి కారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మార్కా పురం ఏడీఏ పీవీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 37 బృందాలుగా విడిపోయి 33 గ్రామాల్లో 2532 సర్వీస్‌లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న 36 మందిపై కేసులు నమోదు చేశారు. రూ.1.36లక్షల అపరాధ రుసుం విధించినట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఈ దాడుల్లో ఒంగోలు డీపీఈ హైమావతి, డీఈఈలు ఎన్‌సీయూ నాయక్, హనుమంత నాయక్, కంభం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల ఏఈలు పాల్గొన్నారు.

అందుబాటు ధరలో ఇసుకను అందించడమే ప్రభుత్వ ధ్యేయం


ఇసుక నిల్వ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): అందరికీ అందుబాటులో ఇసుకను ఉంచేందుకే కూటమి ప్రభుత్వం నియోజకవర్గస్థాయిలో నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక బోడపాడు రోడ్డులో నియోజకవర్గ స్థాయి ఇసుక నిల్వ కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుకను ప్రజలకు అందుబాటులో లేకుండా చేశారన్నారు. దీంతో ఒకవైపు కార్మికులు పనిలేక, మరోవైపు భవన నిర్మాణదారులు అధిక ధరలతో తీవ్ర ఇబ్బందులు పడాల్సివచ్చిందన్నారు. గత ప్రభుత్వ పాపాల వలన నిర్మాణరంగం కుదేలై తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక విధానాన్ని ప్రకటించి ప్రజలకు అందుబాటు ధరలో ఇసుకను అందిస్తోందన్నారు. నిల్వ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నకిలీమందులు అమ్మితే కఠినచర్యలు

పొదిలి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రైతులకు నకిలీ పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి జైన్‌లుబ్దీన్ చెప్పారు. పట్టణంలో సోమవారం పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాలకు పంటలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. పురుగు మందులు పిచికారీ చేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారన్నారు. అది అదునుగా చేసుకొని దుకాణ యజమానులు రైతులకు నకిలీ మందులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేయరాదని చెప్పారు. అదేవిధంగా రైతులు కొనుగోలు చేసిన పురుగుమందులకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. బిల్లు ఇవ్వకపోయినా, స్టాకు రికార్డులు నిర్వహణ సక్రమంగా లేకపోయినా చర్యలు ఉంటాయన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం


మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

త్రిపురాంతకం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన పంటలకు కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేస్తామని ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు చెప్పారు. మండలంలోని విశ్వనాథపురం, ఎండూరివారిపాలెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్‌తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ధాన్యం సేకరించిన 24 గంటలలోనే రైతుల ఖాతాల్లో నగదును జమ చేసే వీలు కూడా కల్పించిందన్నారు. దళారులను నమ్మవద్దని, ప్రతి రైతూ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని చెప్పారు. గతంలో ఇక్కడ చాలా అవినీతి జరిగిందని, ప్రస్తుతం పారదర్శకంగా కేంద్రాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏవో నీరజ, మండల టీడీపీ నాయకులు ఎం.వలరాజు, ఎం.శ్రీనివాసరెడ్డి, డి.చలమయ్య, ఆళ్ల నాసరరెడ్డి, జి.వెంకటనారాయణ, కె.కొండలు, బి.వెంగళరెడ్డి పాల్గొన్నారు.

అవీఇవీ

కమ్మేసిన మంచు

దట్టంగా వ్యాపించడంతో వాహనచోదకులకు ఇక్కట్లు


గుండ్లకమ్మ బ్రిడ్జిపై మంచులో ప్రయాణిస్తున్న బస్సులు, వాహనాలు

అద్దంకి, డిసెంబరు 9 : అద్దంకి ప్రాంతంలో మంచు దట్టంగా వ్యాపించింది. మూడు రోజులుగా ఉదయం సమయంలో మంచు ఎక్కువగా ఉంటుంది. ఉదయం 8 గంటల వరకు కూడా మంచు వీడకపోవడంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన రోడ్లలో సైతం వాహనాల ప్రయాణానికి మంచు అడ్డంకిగా మారింది. దగ్గరకు వచ్చే వరకు ముందు, ఎదురు వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు కూడా దైనందిన కార్యక్రమాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. మంచు ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు


మాట్లాడుతున్న ఆర్డీవో గ్లోరియా

పర్చూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో గ్లోరియా అన్నారు. పర్చూరు మండలం చిననందిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ పీ.బ్రహ్మయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆర్డీవో తెలిపారు. రైతుల సమస్యలను అర్జీల రూపంలో అందజేస్తే వాటిని పరిశీలించి తగు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆచూకీ తెలియని వ్యక్తి మృతదేహం గుర్తింపు


ఆచూకీ తెలియని వ్యక్తి మృతదేహం

టంగుటూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : టంగుటూరు ఉత్తర బైపాస్‌లో ఆచూకీ తెలియని వ్యక్తి మృతదేహాన్ని సోమవారం పోలీసులు గుర్తించారు. అతని వయసు 40 ఏళ్ల లోపు ఉంటుంది. నీలిరంగు జీన్ ప్యాంటు, కృష్ణ బులుగురంగు చొక్కా ధరించి ఉన్నాడు. కాలర్‌పైన టాన్ ట్యాట్స్ టైలర్స్, చిలకలూరిపేట అని రాసి ఉందని ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు తనకు కానీ, సింగరాయకొండ సీఐ, ఒంగోలు డీఎస్పీలలో ఎవరికైనా సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

చెన్నుపాడులో యువతి ఆత్మహత్య


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై అనూక్

పొన్నలూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెన్నుపాడు గ్రామానికి చెందిన గుత్తి మౌనిక (22) సోమవారం ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై అనూక్ కథనం ప్రకారం.. మౌనిక తల్లి ఏడాది క్రితం మృతి చెందింది. తాను కూడా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈనేపథ్యంలో సోమవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఈమేరకు మౌనిక తండ్రి అంజయ్య ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గాయపడ్డ మహిళ మృతి

ముండ్లమూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదఉల్లగల్లు వద్ద ఈనెల 6వ తేదీ మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో గాయపడ్డ మహిళ చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందారు. అద్దంకి పట్టణంలోని పసుమర్తివారిపాలెంకు చెందిన పసుమర్తి స్వరూప(40) అనే మహిళ తన భర్త సామేలుతో ద్విచక్ర వాహనంపై మార్కాపురం మండలం గజ్జలకొండకు వెళుతున్నారు. ఈక్రమంలో ఉల్లగల్లు వద్ద ద్విచక్ర వాహనంపైనుంచి జారి పడటంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే బంధువులు చికిత్స నిమిత్తం ఒంగోలులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందింది. భర్త సామ్యేల్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.నాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌సీసీకి మోడల్ స్కూల్ ఎంపిక



ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులతో ప్రిన్సిపాల్

ముండ్లమూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ముండ్లమూరులోని మోడల్ స్కూల్ ఎన్‌సీసీకి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ కె.పూర్ణచంద్రరరావు తెలిపారు. 34వ ఎన్‌సీసీ బెటాలియన్‌కు చెందిన సుబేదార్ సంతోష్‌సింగ్, ఆర్మీ అధికారి వెంకటనారాయణ సోమవారం మోడల్ స్కూల్‌ను సందర్శించి 70 మంది విద్యార్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 30 మంది విద్యార్థులను ఎన్‌సీసీ మొదటి బ్యాచ్‌కి ఎంపిక చేశారు. ఈసందర్భంగా సుబేదారు సంతోష్‌సింగ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎన్‌సీసీ శిక్షణతో భవిష్యత్‌లో వివిధ దళాలు, పోలీసు నియామకాల్లో చాలా సులువుగా ఉద్యోగాలు సాధించవచ్చునని చెప్పారు. ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ స్కూల్ ఎన్‌సీసీ యూనిట్‌కు కేర్ టేకర్‌గా సోషల్ ఉపాధ్యాయుడు సాధు వెంకటేశ్వరరెడ్డి నియమితులయ్యారన్నారు.

వివాదాస్పద భూమిలో ఆన్‌లైన్ నిలిపివేత

పామూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పుకట్టకిందపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కరోళ్లపాడు రెవెన్యూ గ్రామంలో గల సర్వేనెంబర్ 34లో గల 30.26ఎకరాల్లో ఆన్‌లైన్ చేయడంలేదని తహసీల్దార్ బీవీ రమణారావు తెలిపారు. ఈ భూమి కోర్టు వివాదంలో ఉన్నందున ఎవరిపేరు మీద పాస్ పుస్తకం, ఆన్‌లైన్ చేయడం లేదని తెలిపారు. కరోళ్లపాడు సర్వేనెంబర్ 34లో భూ మాయ శీర్షికన సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈభూమికి సంబంధించి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. ఈభూమి ప్రస్తుతం సాగులో లేకపోవడంతో చిల్లచెట్లతో నిండి ఉందన్నారు. ఆ భూమిపై కనిగిరి జూనియర్ జడ్జి కోర్టులో ఓఎస్ నెంబర్ 117/2017 విచారణ పెండింగ్‌లో ఉందని తెలిపారు.



మంగు వాతావరణంతో ఆగిన మగ్గం

వీడని మంగు ఆగిన మగ్గం

చీరాల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గత కొంతకాలంగా తుఫాన్లు ప్రభావంతో వర్షాలు, ఆ తరువాత మంగు వాతావరణంతో మగ్గం పని కుంటుపడింది. ప్రస్తుతం వర్షం ఆగినప్పటికీ మంగు వాతావరణం కొనసాగుతోంది. మగ్గం పని సక్రమంగా సాగడం లేదు. రోజుకు మూడు, నాలుగు గంటల పని కూడా సాగటం లేదని చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా సగటు చేనేత కార్మికులు వారంతపు మజూరీ బట్వాడా(కూలీ పంపిణీ)తోనే భృతి సాగిస్తుంటారు. అయితే దాదాపు 10, 15 రోజుల నుంచి సక్రమంగా పని సాగడం లేదు. వ్యాపారులు వాతావరణం సక్రమంగా లేకపోవడంతో పెట్టుబడులు పెట్టేందుకు వెనకడుగు వేస్తున్నారు. పెద్ద రకాలు నేసే వారు ఒకింత ఆర్థిక పరిపుష్టితో ఉంటారు. వారికి కొన్ని రోజులు పని ఆగినా పెద్ద కష్టమేమీ ఉండదు. చిన్న రకాలు నేసే వారి పరిస్థితి చెప్పలేనిది. ప్రధానంగా వ్యాపారుల వద్ద కూలికి వెళ్లే కార్మికుల పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని ఆ రంగ ప్రతినిధులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో కార్మికులకు పని భద్రత కల్పించాలని కోరుతున్నారు.

ఏఎస్ఐ బాధ్యతల స్వీకరణ



ఇంకొల్లు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు మండల పరిధిలో రాత్రివేళ గస్తీ పెంచడంతో పాటు నేర నియంత్రణకు కృషి చేస్తానని ఏఎస్ఐ నాగలక్ష్మి తెలిపారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన నాగలక్ష్మి మాట్లాడారు. గతంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఇంటెలిజెన్స్ అధికారిగా, తదుపరి చందోలులో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై ఇంకొల్లుకు వచ్చినట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తానని, సిబ్బంది సమష్టి కృషితో ముం దుకు సాగుతామని చెప్పారు.

తాగి నిద్రపోతున్నారు!

- మందుబాబులకు అడ్డాగా ఆర్టీసీ బస్టాండ్‌లు
- మద్యం మత్తులో బల్లలపై సేదతీరుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



నిరుపయెగంగా ఉన్న బల్లికురవ బస్ స్టేషన్‌లో మద్యం బాటిళ్లు, గ్లాసులు

అద్దంకిటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ మందుబాబులకు లాడ్జిగా మారింది. ఫుల్లుగా తాగొచ్చి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు వేచి ఉండే బెంచీలపై దర్జాగా నిద్రపోతున్నారు. కొందరు మద్యం తాగి తూలుతూ వచ్చి బల్లలపై స్పృహ లేకుండా ఉంటున్నారు. మత్తులో అక్కడే మల విసర్జన చేస్తున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు బల్లలపై, మరికొందరు బల్లల కింద పడి ఉండడంతో అటుగా వెళ్లేందుకు ప్రయాణికులు భయపడుతున్నారు. పైగా ఆ ప్రాంతమంతా దుర్గంధంగా మారడంతో నిల్చోలేని పరిస్థితి నెలకొంటుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ బస్టాండ్‌లో మద్యం తాగొచ్చి ఇలా చేస్తున్నా ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు బస్టాండ్‌లో మందుబాబులు లేకుండా చర్యలు తీసుకోవాలని, లోపలా బయట పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.



అద్దంకిలో తాగి పడి ఉన్న వ్యక్తి

బల్లికురవలో నిరుపయోగం

బస్సులు రాకపోవడంతో బార్‌గా మారిన స్టేషన్

బల్లికురవ : ప్రయాణికుల సౌకర్యార్థం ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసిన నిర్మించిన బస్టాండ్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. ప్రయాణికులకు ఉపయెగ పడాల్సిన బస్ స్టేషన్ మందు బాబులకు నిలయంగా మారింది. బస్సులు బస్ స్టేసన్‌లోకి రాకపోవడం వలనే ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు ఆరోపిస్తున్నారు. బల్లికురవలో మూడు దశాబ్దాల కిందట ప్రయాణికులకు ఇబ్బందిలు లేకుండా ప్రభుత్వం రూ.5లక్షల ఖర్చుతో బస్ స్టేషన్‌ను నాలుగు రోడ్ల జంక్షన్‌లో నిర్మించింది. మెదట్లో బస్సులు అన్ని స్టేషన్‌లోకి రావడం కంట్రోలర్‌ను ఉంచడంతో ప్రయాణికులు కూడా లోపలికి వచ్చి అక్కడే బస్సులను ఎక్కేవారు. ఆ తర్వాత అర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో బస్సులు బస్టాండ్ రాకుండా రోడ్డు మీది నుంచే వెళ్తున్నాయి. అప్పటి నుంచి బస్టాండ్ నిరుపయోగంగా మారింది. దీనిని ఆసరాగా తీసుకొని మద్యం తాగివచ్చిన వారు బస్టాండ్‌లోనే సేద తీరుతున్నారు. దీనిపై పలుమార్లు ప్రయాణికులు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు నాలుగు రోడ్ల కూడలి వ ద్ద ఎండైనా, వానైనా బస్సుల కోసం వేచి ఉండి వెళ్తున్నారు. దీంతో బస్టాండ్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రాత్రి వేళ లైట్లు లేకపోవడంతో మందుబాబులు బార్‌గా ఉపయోగించుకుంటున్నారు. పగటి పూట కూడా అక్కడే మందు తాగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆర్టీసీ బస్టాండ్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకు రావాలని, అన్ని బస్సులు స్టేషన్ నుంచి తీస్తే మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.



బల్లలపై పడుకున్న వ్యక్తులు



ఎంపికైన అభ్యర్థులతో కళాశాల ప్రిన్సిపాల్, ప్రతినిధులు

జాబ్ మేళాలో 59 మంది ఎంపిక

అద్దంకిటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు 59 మంది ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మోహనరావు తెలిపారు. మొత్తం 116 ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా, 104 మంది హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో పలు కంపెనీలకు 59 మంది ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని ప్రిన్సిపాల్ మోహనరావుతో పాటు ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఎంవీ సత్యనారాయణ, జేకేసీ కోఆర్డినేటర్ ఎస్.షర్మిలారాణి, వి.శిఖామణి, మెంటర్ వినుకొండ రమేష్ అభినందించి శుభాకంక్షలు తెలియజేశారు.

దివ్యాంగుల ఇళ్ల సమస్యను పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చినగంజాం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని దివ్యాంగుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి జి.ప్రతాప్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కారాల వేదిక కార్యక్రమంలో తహసీల్దార్ జె.ప్రభాకరరావుకు మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు సైకం ఏడుకొండలుతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని 58 మంది దివ్యాంగులకు గతంలో సర్వే నెంబరు 595 లో ఎకరా30సెంట్ల ప్రభుత్వ భూమిని కేటాయించి ఇళ్ల పట్టాలు మంజూరు చేసినట్లు ప్రతాప్‌కుమార్ తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో ఆ స్థలంలో కొందరి గుడిసెలను తొలగించి కొంత మంది అక్రమార్కులు నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉన్నారని తెలిపారు. తగు చర్యలు తీసుకొని దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చినగంజాం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని చినగంజాం 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నూతన బ్రేకర్ ఎరెక్షన్ పనుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాను తాత్కాలింగా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈఈ పి.గణనారాయణ సోమవారం ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని మున్నంవారిపాలెం, సోపిరాల, పూలవారిపాలెం, కడవకుదురు, చింతగుంపల్లి, గొనసపూడి గ్రామాల వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

హైస్కూల్‌కు బల్లల బహూకరణ



పూర్వవిద్యార్థులు బహూకరించిన బల్లలతో ఉపాధ్యాయులు

మార్టూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జడ్పీ హైస్కూల్‌లో 1983-84కు చెందిన 10 వతరగతి పూర్వ విద్యార్థులు 6 బల్లలను బహుకరించారు. సోమవారం వాటిని ఉపాధ్యాయుల సమక్షంలో స్కూలుకు అప్పగించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఘంటసాల బంగారుబాబు, కమ్మ సుబ్బయ్య, పొత్తూరి రమేష్ బాబు ప్రధానోపాధ్యాయులు రూత్‌మేర్సీజాయ్, ఉపాధ్యాయులు రాము, గిరి, వెంకట్రావు పాల్గొన్నారు.

అదానితో గత వైసీపీ ప్రభుత్వ ఒప్పందాన్ని రద్దు చేయాలి

బల్లికురవ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వం అదానితో కుదుర్చుకున్న ఆర్థిక ఒప్పందాలను కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్‌ను కలిసి విన్నవించారు. పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, మండల నాయకులు వల్లెపు నరసింహం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

బల్లికురవ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వైదన గ్రామ శివార్లో పేకాట ఆడుతున్న శిబిరంపై సోమవారం సంతమాగులూరు సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.1,18,300 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ దాడిలో బల్లికురవ ఎస్ఐ జీవీ చౌదరి, సంతమాగులూరు ఎస్ఐ పట్టాభిరామ్య, బల్లికురవ స్పెషల్ బ్రాంచి కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బల్లికురవ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన పూసుకూరి హరిబాబు(39) సోమవారం చిలకలూరిపేట సమీపంలోని హైవే రోడ్డు వద్ద లారీ ఢీకొనడంతో మృతి చెందాడు. పొలం పనులతోపాటు చిరు వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న యువకుడు హరిబాబు చిలకలూరిపేట వెళ్లి తిరిగి వస్తుండగా లారీ ఢీకొనడంతో మృతి చెందాడు. హరిబాబుకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

చికిత్స పొందుతూ..

మార్టూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని బైక్ ఢీకొన్న ప్రమాదంలో తీవ్రగాయాలకు గురై గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎస్‌కే సుభాని (40) ఆదివారం రాత్రి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ పులి ఆంజనేయులు సోమవారం తెలిపారు. అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కందుకూరుకు చెందిన ఆయన నాలుగేళ్లుగా మార్టూరులోనే అత్త వారింట్లోనే ఉంటున్నారు. ఈనెల 7వ తేదీన ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఆయన్ని మరో బైకిస్టు ఢీకొట్టాడు. సుభాని భార్య మస్తాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

లారీ ఢీకొని పూజారి మృతి



శ్రీరామచంద్రమూర్తి

అద్దంకి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : లారీ ఢీకొని పూజారి శ్రీరామచంద్రమూర్తి (73) మృతి చెందారు. పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. శింగరకొండకు చెందిన కోట శ్రీరామచంద్రమూర్తి ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో పూజారిగా పనిచేస్తూ దశాబ్ద కాలం కిందట ఉద్యోగ విరమణ చేశారు. శింగరకొండపాలెం దేవాలయంలో పూజారిగా చేయడంతో పాటు పలు గ్రా మాలకు పురోహితులుగా ఉంటూ వివాహ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తుంటూ అందరికీ సుపరిచుతులుగా ఉన్నారు. సోమవారం సాయంత్రం శింగరకొండ నుంచి మోటార్‌సైకిల్‌పై అద్దంకి పట్టణానికి వచ్చి పోతురాజు గండి వద్ద నామ్ రోడ్డు క్రాస్ చేసే క్రమంలో వెనుక నుంచి వచ్చిన లారీ ఢీ కొట్టింది. లారీ ముందు బంపర్‌లో ఇరుక్కుపోయి సుమారు 20 మీటర్ల దూరం ఈడ్చుకుపోయింది. ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మృతి చెందారు. శ్రీరామచంద్రమూర్తికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమారులు కిషోర్, రామకృష్ణ శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో పూజారులుగా పనిచేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



చెన్నుపాటి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

చెన్నుపాటి ఆశయాలను అనుసరించాలి

అద్దంకిటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సమాజాభివృద్ధికి తన జీవితాన్ని అంకింతం చేసిన మహనీయుడు చెన్నుపాటి లక్ష్మయ్య అని, ఆయన ఆశయాలను ఉపాధ్యాయులందరూ కొనసాగించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో లక్ష్మయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.బాబూరావు, గౌరవ అధ్యక్షుడు వి.సుధాకర్, ప్రధాన కార్యదర్శి బి. పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, ట్రెజరర్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు హనుమంతరావు, చంద్రశేఖర్, గంగాధర్, కృష్ణారావు, శ్రీను పాల్గొన్నారు.

ప్రయాణికుల సమస్యలకు పరిష్కారం

అద్దంకి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : డయల్ యువర్ డీఎంకు ప్రయాణికుల నుంచి వచ్చిన సమస్యలకు పరిష్కారం చేపట్టినట్లు డీఎం రామ్మోహనరావు తెలిపారు. వినుకొండ నుంచి అద్దంకి వచ్చేందుకు సాయంత్రం సమయంలో అదనపు బస్‌ను ఏర్పాటు చేయడంతో పాటు సమయాలను ప్రయాణికులకు అనుకూలంగా మార్పు చేసినట్లు డీఎం రామ్మోహనరావు తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 4-30, 5-00, 5-00 గంటలకు వినుకొండలో బయలు దేరే విధంగా సమయాలను మార్పు చేసినట్లు తెలిపారు. బొద్దికూరపాడు నుంచి విజయవాడకు నడుపుతున్న బస్‌ను మిగిలిన రోజులలో మాదిరిగానే ఆదివారం కూడా నడిపేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బల్లికురవ మీదుగా గుంటూరు సర్వీసును నడపడం సాధ్యం కాదని తెలిపారు.

కోలలపూడిలో నేలకొరిగిన వరి

- ఆవేదనలో రైతులు
- పరిశీలించిన వ్యవసాయాధికారులు



వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ సిబ్బంది

మార్టూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నాలుగు రోజుల కిందట కురిసిన వర్షాలకు మండలంలోని కోలలపూడి గ్రామంలో చేతికి అంది వచ్చిన సుమారు 80ఎకరాల వరి పంట సాగు పొలంలో నేలకొరిగింది. పొలంలో పడిపోయిన వరి పంటను వ్యవసాయ సిబ్బంది పరిశీలించారు. వాస్తవంగా గత వారం రోజుల కిందట తుపాన్ కారణంగా అడపా దడపా కురిసిన వర్షాలకు, గాలులకు పొలంలో చేతికి అందేదశలో ఉన్న వరిపంట వడ్లగింజలు బరువై మొక్కలకు కొంతభారం ఏర్పడింది. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి 80 ఎకరాలలోని వరి పంట నేలకు ఆనింది. గత మూడేళ్లతో పోలిస్తే ఈ ఏడాది మండలంలో వరిపంట సాగు విస్తీర్ణ పెరిగింది. ఖరీఫ్, రబీలలో 2070 ఎకరాలు వరి పంట సాగుచేస్తున్నారు. ఇదిలా వుండగా పడిపోయిన వరి పంటను పరిశీలించిన వ్యవసాయ సిబ్బంది వడ్లు మొలకలు రాకుండా ఉండడానికి 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. నేలకొరిగిన వరి పంటను పరిశీలించిన అనంతరం ఈ విషయాన్ని జిల్లా వ్యవసాయఅధికారులకు తెలియచేస్తామని వ్యవసాయ అధికారి వీరగంధం కిరణ్ కుమార్ తెలిపారు.

మూడు రోజులు వరి కోతలు వద్దు

తుఫాను హెచ్చరిక ఉన్నందువలన మంగళ, బుధ, గురు వారాలలో రైతులు వరికోతలు చేపట్టవద్దని వ్యవసాయ అధికారి వీరగంధం కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కోలలపూడిలో వరి, మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. గత మూడురోజులు క్రితం కురిసిన వర్షాలకు మొక్కజొన్న ఎదుగుదల పై ప్రభావం పడే అవకాశం ఉందని, అందుకు సంబంధించి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు మండలంలో రైతులు నష్టపోయిన పంట వివరాలను గుర్తించాలని, రైతులకు పంట నష్టపరిహారాన్ని అందచేయాలని రైతుసంఘ మండల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మినుము, వైట్ బర్లీ, పొగాకు నష్టం జరిగిందన్నారు. సమావేశంలో కంది మళ్ల రామకోటేశ్వరరావు, హనుమంతరావు, రాంబాబు, సూరిబాబు, మోహనరావు పాల్గొన్నారు.

మొక్కజొన్న, వరి కోతను వాయిదా వేయండి

అద్దంకిటౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): వాయుగుండం కారణంగా ఈ నెల 11, 12 తేదీల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మొక్కజొన్న, వరిని సాగు చేసిన రైతులు కోతలను వాయిదా వేసుకోవాలని వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సోమవారం పకటన ద్వారా తెలిపారు.



రేషన్ డీలర్ పోస్టులకు పకడ్బందీగా పరీక్ష

హాజరైన 94 మంది



రాత పరీక్షలను పరిశీలిస్తున్న తహసీల్దార్ గోపీకృష్ణ

చీరాలటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : చీరాల డివిజన్ పరిధిలోని నోటిఫికేషన్ ద్వారా జారీ అయిన చౌకధరల దుకాణాలకు డీలర్‌ల నియామకానికి సంబంధించి రాత పరీక్షలు సోమవారం స్థానిక ఎన్‌ఆర్‌అండ్‌పీఎం హైస్కూల్‌లో పటిష్ట భద్రత నడుమ జరిగాయి. వీటిని తహసీల్దార్ గోపీకృష్ణ పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలో మొత్తం 139 రెగ్యులర్ డీలర్‌లు ఖాళీగా ఉండగా, కొత్తగా మరో నాలుగు దుకాణాలు ఏర్పాటు అ య్యాయి. దీంతో 143 దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఈ పరీక్షలు ఈనెల 2వ తేదీనే జరగాల్సి ఉండగా, తుఫాన్ ఒకవైపు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు బాపట్ల కార్యక్రమం ఉండడంతో పరీక్షలు సోమవారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని పది మండలాలకు సంబంధించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పనలో భాగంగా చేపట్టిన ఈ పరీక్షలకు 112 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా, 94 మంది మాత్రమే హాజరయ్యారు. 18 మంది గైర్హాజరయినట్లు అధికారులు తెలిపారు. పరీక్షల్లో ఉత్తమ మార్కులు ఆధారంగా త్వరలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

అదుపుతప్పి కారును ఢీకొన్న ఆటో

ఇద్దరికి తీవ్ర గాయాలు

చీరాలటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారిలో ఆటో అదుపు తప్పింది. ఈక్రమంలో ముందు వెళుతున్న కారును ఢీకొంది. ఈ ఘటన సోమవారం మధ్యాహ్నం 216 జాతీయ రహదారిలోని అక్కాయిపాలెం వద్ద చోటుచేసుకుంది. ఆటో డ్రైవర్ సురేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. ఒంగోలు కేశవస్వామి వీధికి చెందిన దండూరి సురేంద్ర, క్లీనర్ రవితేజ పీవోపీ మెటీరియల్ లోడును బాపట్ల దించేందుకు ఆటోలో వెళ్తున్నారు. ఈక్రమంలో అక్కాయిపాలెం వద్ద అదుపు తప్పి ముందు వెళుతున్న కారును ఢీకొన్నారు. ఘటనలో కారు వెనుక భాగం దెబ్బతినగా, వీరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటో కూడా చాలాభాగం దెబ్బతింది. అయితే స్థానికులు వీరిని 108 సహాయంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో మరుగుదొడ్లకు మరమ్మతులు

ఇంకొల్లు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : 40 గ్రామాలకు కేంద్రంగా ఉన్న ఇంకొల్లు ఆర్టీసీ బస్టాండులో మరుగుదొడ్ల మరమ్మతులు చేపట్టారు. 1993లో వాటిని నిర్మించగా నాటి నుంచి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయలేదు. చీరాల డీఎం శ్యామల సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మరమ్మతులకు రూ.4లక్షల నిధులు కేటాయించారు. సోమవారం పనులు మొదలు పెట్టారు. లోపల పైపులైన్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టారు. బస్టాండ్‌లో అభివృద్ధి పనులు చేయడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తపరుస్తున్నారు.



బస్టాండ్‌లో జరుగుతున్న పనులు